ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 195 శుక్రవారం 03 - 07 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 195 Friday 03 - 07 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## అమర్‌నాథ్ యాత్ర తొలి బృందానికి చందర్‌కోట్‌లో ఘన స్వాగతం

- బల్తాల్ మార్గ యాత్రికులను ఆహ్వానించిన అధికారులు, పౌర సమాజం
- భద్రత, వసతులపై విస్తృత ఏర్పాట్లు చేసిన జమ్మూకశ్మీర్ యంత్రాంగం
- నేటి నుంచి ప్రారంభమై 57 రోజుల పాటు కొనసాగనున్న పవిత్ర యాత్ర
- ఇప్పటికే 3.5 లక్షల మందికి పైగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్



**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 02 :**
అమర్‌నాథ్ యాత్రకు సర్వం సిద్ధమైంది. ఈ యాత్రలో భాగంగా బల్తాల్ మార్గంలో బయల్దేరిన తొలి బృందం యాత్రికులకు నేడు ఘన స్వాగతం లభించింది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్ వద్ద ఏర్పాటు చేసిన లంగర్ (ఉచిత భోజనశాల) వద్ద అధికారులు, స్థానికులు యాత్రికులను సాదరంగా ఆహ్వానించారు. రాంబన్ జిల్లా యంత్రాంగం, పౌర సమాజ ప్రతినిధులు, పలు లంగర్ - మిగతా 2 లో

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

- బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు
- చైర్మన్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా అందిన సందేశం
- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, ప్రాంగణంలో క్షుణ్ణ తనిఖీలు
- తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని, ఉత్తుత్తిదేనని ప్రకటన
- ఈమెయిల్ మూలాలపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 02 :**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయంలో గురువారం బాంబు బెదిరింపు కలకలం రేపింది. బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి ఈమెయిల్ ద్వారా వచ్చిన ఈ బెదిరింపు నకిలీదని పోలీసులు నిర్ధారించారు. - మిగతా 2 లో




## ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు మధ్యాహ్న భోజనం

- విద్యార్థులతో పాటు టీచర్లకూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్
- కేబినెట్ కీలక నిర్ణయం
- సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
- పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులతో పాటు టీచర్లకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని కేబినెట్ నిర్ణయం
- భోజన నాణ్యత, పర్యవేక్షణ పెంచడమే లక్ష్యం
- తెలంగాణ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం
- తొలి కాగితరహిత కేబినెట్ భేటీ



**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 02 :**
ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులతో పాటు టీచర్లకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఇందుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు అందజేసే భోజనం నాణ్యతను పెంచడంతో పాటు, పర్యవేక్షణను మెరుగుపరిచి జవాబుదారీతనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పీఎం-పోషణ్ (మధ్యాహ్న భోజనం) పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అదే భోజనాన్ని స్వీకరించడం వల్ల ఆహార పరిశుభ్రత, పోషక విలువలు మరింత మెరుగవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధ్యాయుల ప్రత్యక్ష - మిగతా 2 లో




## బోడుప్పల్‌లో ఉద్రిక్తత కల్వకుంట్ల కవిత అరెస్ట్

- తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని ఆరోపణ
- కవితతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 02 :**
తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన - మిగతా 2 లో

## చర్చకు పిలిచి మొహం చాటేశారు




- మంత్రి జూపల్లిపై హరీశ్ రావు ఫైర్
- చర్చకు పిలిచి మంత్రి జూపల్లి రాలేదని హరీశ్ రావు విమర్శలు
- తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నేతలు, గైర్హాజరైన మంత్రులు
- గన్ పార్క్ వద్దకు వెళ్తుండగా హరీశ్ రావు, ఇతర నేతల అరెస్ట్
- ఖాళీ కుర్చీతో జూపల్లి కోసం కేటీఆర్ ఎదురుచూపులు
- టెండర్లు, అప్పులపై చర్చకు కాంగ్రెస్ భయపడుతోందన్న బీఆర్ఎస్




## అంటార్కిటికాలో ‘రక్త జలపాతం’

- ఇనుము అధికంగా ఉన్న ఉప్పునీరు గాలితో చర్య జరపడం వల్లే ఎరుపు రంగు
- ఈ నీటి మూలం గ్లేసియర్ కింద 15 లక్షల ఏళ్ల నాటి పురాతన సరస్సు
- గ్లేసియర్‌లోని పగుళ్లు, రహస్య మార్గాల గుండా నీరు పైకి
- మంచు కింద లక్షల ఏళ్లుగా సూక్ష్మజీవులు జీవిస్తున్న వైనం

## 50 శాతం పట్టభద్రుల్లో నైపుణ్యాలు శూన్యం





- శ్రీసిటీ వర్సిటీ ప్రారంభోత్సవంలో శ్రీనిరాజు
- తిరుపతి జిల్లా శ్రీసిటీలో అంతర్జాతీయ యూనివర్సిటీ ప్రారంభం
- యువతలో నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడమే తమ లక్ష్యమన్న చైర్మన్ శ్రీనిరాజు
- సీఎం చంద్రబాబు నిర్దేశం మేరకే గ్యారంటీ ఉపాధి లక్ష్యంగా వర్సిటీ ఏర్పాటు
- విదేశీ వర్సిటీల తరహాలో వర్క్ స్టడీ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు వెల్లడి

**వార్త సంధ్య, అమరావతి, జులై 02 :**
మన దేశంలో ఏటా కోటికి పైగా యువత డిగ్రీలు పూర్తి చేస్తున్నా, వారిలో 50 శాతానికి పైగా మందిలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదని శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నైపుణ్యాల కొరత కారణంగా 18-22 ఏళ్ల మధ్య వయసున్న యువత నుంచి ఉత్పాదకత కొరవడుతోందని ఆయన అన్నారు. - మిగతా 2 లో

## ‘పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి’

- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్- జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ



**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 02 :**
‘పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి’ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్-జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్ నాయకురాలు తన ‘చెల్లెలు’ అని మోదీ సంబోధించారు.“భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర - మిగతా 2 లో

## 16 నుంచి ‘తల్లికి వందనం’ రెండో విడత

- జులై 16 నుంచి 18 మధ్య తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న మంత్రి లోకేశ్
- 150 రోజుల్లో 16,000 టీచర్, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని వెల్లడి
- ఈ ఏడాది మరో 10,000 పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న లోకేశ్
- ప్రభుత్వ విజయాలపై జులై 15 నుంచి ఇంటింటి ప్రచారం చేయాలని పిలుపు



**వార్త సంధ్య, అమరావతి, జులై 02 :**
‘తల్లికి వందనం’ పథకం రెండో విడత నిధులను జులై 16 నుంచి 18వ తేదీల మధ్య తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా - మిగతా 2 లో

## ఏపీ నుంచి దేశవ్యాప్తంగా ‘వీబీ జీ రామ్ జీ’ పథకం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా ప్రారంభం
- మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ
- గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం
- వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలన్న చంద్రబాబు
- గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారని, మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని గుర్తుచేసిన సీఎం
- ఏపీలోని రైల్వే కోడూరు నుంచి ‘వీబీ జీ రామ్ జీ’ జాతీయ పథకం ప్రారంభం
- చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచిన ఏపీ
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**వార్త సంధ్య, అమరావతి, జులై 02 :**
వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా - మిగతా 2 లో

# సంపాదకీయం

## బంగ్లాతో అతుకు..!



నాకు చావంటే భయంలేదు, ఈ ఏడాదిలోనే నా స్వదేశంలో కాలూనుతానని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రకటించారు. రెండేళ్ళక్రితం దేశం నుంచి పారిపోయి, భారత్‌లో తలదాచుకున్న ఆమెకు ఒక్కసారిగా అంత ధైర్యం ఎందుకు వచ్చిందో తెలియదు. గత ఏడాది నవంబరులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించినప్పటినుంచీ ఆమెను అప్పగించమంటూ ఆ దేశం మనను అదేపనిగా పోరుతున్నది. ఈ తరుణంలో నిజంగానే హసీనా తన మాటకు కట్టుబడితే అది అమిత సాహసమే. ఉరిశిక్ష విధించిన సదరు ట్రిబ్యునల్‌ను దేశాన్ని అవిచ్ఛిన్నంగా పాలిస్తున్న కాలంలో హసీనాయే ఏర్పాటు చేశారు. అది వెలువరిస్తూ వచ్చిన తీర్పుల ఆధారంగానే ఆమె శత్రుసంహారం సాగించారు. బుధవారం ఆమె పార్టీ ఈ ట్రిబ్యునల్ రద్దుకోసం బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతోంది. అక్రమంగా, రాజ్యాంగవ్యతిరేకంగా ఏర్పాటైన ఈ ట్రిబ్యునల్ తమ నాయకురాలికి విధించిన ఉరిశిక్షను రద్దుచేయాలన్నది దాని డిమాండ్. రెండేళ్ళక్రితం ఆమె ఆదేశాలమేరకే భద్రతాబలగాలు హెలికాప్టర్లు, డ్రోన్లు, మారణాయుధాలు వాడి ఉద్యమకారులను ఊచకోత కోశాయంటూ, ఆమెకు ఈ ట్రిబ్యునల్ మరణశిక్షతో పాటు అత్యంత కసిగా ఇంకొన్ని శిక్షలు కూడా విధించింది. అసలు ఆ ఉద్యమమే ప్రజావ్యతిరేక తీవ్రవాద గ్రూపుల ఆధ్వర్యంలో, రాజకీయ ప్రేరేపిత లక్ష్యాలతో జరిగిందని, భద్రతాదళాలు తీసుకున్న ప్రతీ చర్యకూ తమ నాయకురాలిని బాధ్యురాలిని చేయడం సరికాదని ఆ పార్టీ తన సుదీర్ఘమైన ప్రకటనలో వాదించింది. అంతర్జాతీయ పర్యవేక్షణలో తనపై విచారణ జరిపించాలన్న తమ నాయకురాలి కనీస కోరికను కూడా నెరవేరనివ్వకుండా ఈ ట్రిబ్యునల్‌ను అడ్డుపెట్టుకొని పాలకులు రాజకీయ కక్షతీర్చుకుంటున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ ఈ దేశవ్యాప్త నిరసనోద్యమాలకు సిద్ధపడుతోంది. హసీనాతో అంటకాగిన చాలామంది నాయకులను, అలనాటి మిత్రపక్షనేతలను కూడా ఈ ట్రిబ్యునల్ వదలడం లేదు. బుధవారం కూడా ఆ ట్రిబ్యునల్ రెండేళ్ళనాటి హింసకు కారకుడంటూ ఆమెకు కుడిభుజం లాంటి ఓ నాయకుడికి పదేళ్ళ కఠిన కారాగారం విధించింది. ప్రాణాలకు తెగించి నిజంగానే హసీనా తిరిగి తన స్వదేశానికి తిరిగివెళ్లిపోతారా? అన్న ప్రశ్నను అటుంచితే, ఆమె భారత్‌లో ఉన్నంతకాలం ఉభయదేశాల సంబంధాలు సవ్యంగా ఉండవన్నది వాస్తవం. 2024 ఆగస్టు 4న ఆమె పదవినుంచి దిగిపోయేంతవరకూ ఈ రెండుదేశాల స్నేహం, సాన్నిహిత్యం అద్భుతంగా ఉండేది. దాదాపు రెండుదశాబ్దాలపాటు భారత్ నిబ్బరంగా, నిర్భయంగా ఉండగలిగింది. అమెరికా ఆశీస్సులు, మన పొరుగుదేశాల అండదండలతో అనేక నెలలు సాగిన ఆ పోరాటంతో ఆమె చివరకు ప్రాణరక్షణకోసం పరుగులు తీయాల్సి వచ్చింది. తాత్కాలిక ప్రభుత్వాధినేతగా వచ్చిన మహ్మద్ యూనిస్ అందరి ఒత్తిళ్ళకూ లొంగి ఆమెకూ, ఆశ్రయం ఇస్తున్న భారత్‌కూ వ్యతిరేకంగా వ్యవహరించడంతో ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దిగజారాయి. హిందూ మైనారిటీలపై సాగిన దాడులను భారత్ తప్పుబడుతున్నకొద్దీ పొరుగుదేశంలో వారిపై హింస పెరుగుతూ వచ్చింది. అవామీలీగ్ మద్దతుదారులపైన కొన్ని సంస్థలూ సంఘాలు చేస్తున్న ఈ దాడుల్లో రాజకీయమే తప్ప మతం లేదని యూనిస్ సమర్థించుకొనేవారు. ఎగుమతులు నిలిపివేయడం వంటి భారత్ ప్రతీకారచర్యలు కూడా పరిస్థితిని వేడెక్కించాయి. గత ఏడాది డిసెంబరులో ఉస్మాన్‌హాదీ హత్య ఘటన మరింత అగాధాన్ని పెంచింది. బంగ్లాదేశ్ భవిష్య రాజకీయ పరిణామాలను అంచనావేయడంలో కాస్తంత జాప్యం జరిగినప్పటికీ, భారత ప్రభుత్వం ముందుగానే తారిఖ్ రహ్మాన్‌తో కాస్తంత సయోధ్య సాధించే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆయన ప్రధాని అయినప్పటినుంచీ ఉభయదేశాల సంబంధాలు కాస్తంత మెరుగుపడటం ఆరంభించాయి. యుద్ధకాలంలో భారత్ పొరుగుదేశానికి ఇంధనాన్ని సైతం అందించింది. ఇటీవల తారిఖ్ రహ్మాన్‌తో భారత విదేశాంగ మంత్రి జయశంకర్ భేటీ మంచి ముందడుగు. తరచు సమావేశాలు జరుగుతూ సంబంధాలను మెరుగుపరచుకొనే ప్రయత్నం సాగుతోంది. నాలుగువేల కిలోమీటర్ల సరిహద్దు ఉన్న బంగ్లాతో నదీజలాలు, విద్యుత్, సరిహద్దు రవాణా, అక్రమవలసలు ఇత్యాది సమస్యలు ఉండటం సహజం. పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల హామీలు నిలబెట్టుకొనే పేరిట చేపడుతున్న చర్యలు బంగ్లాదేశ్‌తో మొగ్గతొడుగుతున్న ఈ సయోధ్యను దెబ్బతీయకుండా చూడాలి. రాజకీయాలను పక్కనబెట్టి ఇరుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలి.

## 16 నుంచి 'తల్లికి వందనం' రెండో విడత

**మొదటిపేజీ తరువాయి -** పేరెంట్-టీచర్ మీటింగ్‌లు (పీటీఎం) నిర్వహించే సమయంలోనే ఈ నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రేణిగుంట మండలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల వ్యవధిలోనే 16,000 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఏడాది మరో 10,000 పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జులై 15 నుంచి 'ఇంటింటి ప్రచారం' చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రతిపక్ష పార్టీల వైఖరిని ప్రస్తావిస్తూ.. కార్యకర్తలు చెడు లక్షణాలను అలవర్చుకోవద్దని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడంతో పాటు, పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 50 శాతం పట్టభద్రుల్లో నైపుణ్యాలు శూన్యం

**మొదటిపేజీ తరువాయి -** తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (ఎస్ఐయూ) ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల్లో 95 శాతం మంది సరైన మార్గనిర్దేశం, సహకారం కోరుకుంటున్నారని శ్రీనిరాజు తెలిపారు. ఈ నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) పూడ్చేందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో శ్రీసిటీ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు గ్యారంటీ ఉపాధి కల్పించాలని మాకు దిశానిర్దేశం చేశారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే సింగపూర్, కెనడా, జర్మనీ వంటి దేశాల్లో అమలవుతున్న వర్క్-స్టడీ మోడల్‌లో ఈ వర్సిటీని తీర్చిదిద్దాం" అని వివరించారు. వర్సిటీలో ఇంక్యుబేషన్, ఇన్నొవేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి, ప్రముఖ పారిశ్రామి కవేత్త ప్రవీణ్ అక్కిరాజు తదితరులు పాల్గొన్నారు. కార్నెగి మెలాన్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ రాజారెడ్డి, కేంద్ర మాజీ వాణిజ్య కార్యదర్శి జీకే పిళ్లై పంపిన సందేశాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

**మొదటిపేజీ తరువాయి -** దీంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇస్రో కేంద్రంలోని చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కార్యాలయానికి ఈ బెదిరింపు మెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రాంగణాన్ని ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు బెదిరింపుపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ-మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఇస్రో కార్యాలయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు కీలక సంస్థలకు ఇలాంటి నకిలీ బెదిరింపులు వస్తున్న నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 29న ఎన్ఐఏ, డీఆర్‌డీఓ వంటి సంస్థలకు బెదిరింపు ఈ-మెయిళ్లు పంపిన కేసులో ఢిల్లీ పోలీసులు ఘజియాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు మధ్యాహ్న భోజనం

**మొదటిపేజీ తరువాయి -** పర్యవేక్షణ ఫలితంగా ఈ పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తొలి కాగితరహిత కేబినెట్ భేటీని నిర్వహిస్తున్నారు. వీబీ జీరామ్‌జీ పథకం అమలుపై నిర్ణయం తీసుకోనున్నారు. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువుల పంపిణీపై కీలక చర్చ జరగనుంది. ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంపై సమాలోచనలు చేయనున్నారు. మూసీ తొలిదశ పనులకు ఆమోదం, మెట్రో విస్తరణపైనా కేబినెట్ చర్చించనుంది.

## ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వీబీ జీ రామ్ జీ' పథకం

**మొదటిపేజీ తరువాయి -** ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు. పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్‌జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు. దొంగ లెక్కలు రాసుకోవడానికి వీలు లేకుండా డిజిటల్ విధానం తెచ్చామన్నారు. పారదర్శకత కోసం రియల్‌టైమ్ మానిటరింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. 'ఓటమి ఎరుగని నాయకుడు శివరాజ్‌సింగ్. ప్రజల మనిషి, అందరి మామ. ఏం అడిగినా వరాలిచ్చే కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్. వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలి, గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటాంమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆ ఘనత పవన్‌దే: ఉపముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతాయని సీఎం తెలిపారు. కొత్త ఆలోచనలు, విధానాలతో సమాజానికి మేలు చేసేలా సంకల్పించారని అన్నారు. 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13226 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఘనత పవన్‌ది సీఎం చంద్రబాబు వివరించారు. 7 వేల కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటితొట్టెలు నిర్మించారన్నారు. కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేసిన ఘనత పవన్‌కల్యాణ్‌దని సీఎం గుర్తుచేశారు. రాయలసీమ - రతనాల సీమగా: కోడూరు-వెంకటగిరి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బస్టాండ్ ఏర్పాటు ఆమోదం తెలిపారు. హార్టీకల్చర్ హబ్‌కు మదనపల్లెలో త్వరలోనే పునాది వేస్తున్నట్లు స్పష్టం చేశారు. గాలేరు-నగరి కాల్వ కోడూరుకు తీసుకొచ్చే బాధ్యత మాదని సీఎం భరోసా ఇచ్చారు. జలధార ద్వారా భూగర్భ జలాలను పెంచుకునేలా సంకల్పించామన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖకు రైల్వే జోన్ సాధించామని ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని తెలిపారు. నరేగాలో 90-10 శాతం ఉండేదని, ఇప్పుడు రాష్ట్ర వాటా 40 శాతం ఉందని గడిచిన ప్రభుత్వ హయాంలో నిధులన్నీ దారి మళ్లించారని సీఎం ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఉంది జాగ్రత్తగా ఉండాలని సీఎం ప్రజలకు సూచించారు. ఆ పార్టీ 'రోజుకో మాట మాట్లాడుతోంది. గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఎన్నికలు అయిపోయాక మావిగన్ అంటున్నారు. మన రాజధాని అమరావతే అది దేవతల రాజధాని. అమరావతి రాజధానికి కేంద్రం సహకరిస్తోంది' అని చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పాలకులు నిర్వీర్యం చేసిన 93 కేంద్ర పథకాలను తాము అధికారంలోకి రాగానే పునరుద్ధరించామని ఆయన తెలిపారు. జల్ జీవన్ మిషన్ సహా వివిధ పథకాలకు రూ. 28 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోందని వైఎస్సార్సీపీపై విరుచుకుపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలోనే మాట నిలుపుకున్నామన్నారు. గొడ్డలి పార్టీ ఎన్నికల ముందు ఓ మాట, అయ్యాక మరో మాట మాట్లాడుతోందని ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## 'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి'

**మొదటిపేజీ తరువాయి -** సమావేశం కోసం భారత్‌కు విచ్చేసిన నా చెల్లెలు, జపాన్ ప్రధాని సనాయె తకాయిచికి స్వాగతం పలుకుతున్నా. ఆమె జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధాని, అలాగే దూరదృష్టి కలిగిన, ప్రజాదరణ పొందిన నాయకురాలు. ఆమె జపాన్‌లోని నారా ప్రిఫెక్చర్‌కు చెందినవారు. ఆ ప్రాంతం భారత్, జపాన్ మధ్య ఉన్న ఉమ్మడి బౌద్ధ వారసత్వానికి ఒక కీలక కేంద్రంగా ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ సంక్షోభ సమయంలో పరస్పర విశ్వాసమే మన అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని నేను చెప్పాను. గత కొన్ని దశాబ్దాలుగా, ఆటోమొబైల్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో భారత్‌కు సహకారం అందించడంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోంది. నేడు, ప్రధాని పర్యటనతో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మేం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం. భారత్- జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్, జపాన్ నుంచి భారత్‌కు 10 ట్రిలియన్‌ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు. మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్-జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

## అంటార్కిటికాలో 'రక్త జలపాతం'

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచంలోనే అత్యంత చల్లని ఖండమైన అంటార్కిటికాలో ఓ జలపాతం రక్తంలా ఎర్రగా ప్రవహిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దాన్ని చూసినవారికి నిజంగానే మంచు కొండల నుంచి రక్తం కారుతున్నట్టే అనిపిస్తుంది. అయితే అది రక్తం కాదు. శతాబ్దకాలంగా శాస్త్రవేత్తలను వేధించిన ఈ రహస్యానికి తాజాగా సమాధానం లభించింది.

### అసలు రహస్యం ఇదే

అంటార్కిటికాలోని టేలర్ గ్లేసియర్ నుంచి ప్రవహించే ఈ జలపాతాన్ని 'బ్లడ్ ఫాల్స్' అని పిలుస్తారు. దీని ఎరుపు రంగుకు కారణం ఇనుము అధికంగా ఉన్న అత్యంత ఉప్పునీరు. మంచు అడుగున ఉన్న ఈ నీరు బయటకు వచ్చిన వెంటనే గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్య జరిపి తుప్పు రంగులోకి మారుతుంది. అందుకే ఈ జలపాతం రక్తంలా ఎర్రగా కనిపిస్తుంది.

### 15 లక్షల ఏళ్ల నాటి సరస్సు

ఈ నీటి మూలం టేలర్ గ్లేసియర్ కింద సుమారు 400 మీటర్ల లోతులో ఉన్న పురాతన సరస్సు. దాదాపు 15 లక్షల సంవత్సరాల క్రితం సముద్రపు నీరు మంచు కింద చిక్కుకుపోయి, కాలక్రమంలో మరింత ఉప్పుగా మారిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉప్పు శాతం చాలా ఎక్కువగా ఉండటంతో తీవ్ర చలిలో కూడా ఈ నీరు గడ్డకట్టకుండా ద్రవరూపంలోనే ఉంటుంది. 1911లో ఆస్ట్రేలియా భూగర్భ శాస్త్రవేత్త గ్రిఫిత్ టేలర్ ఈ జలపాతాన్ని తొలిసారి గుర్తించారు. అప్పట్లో ఎరుపు రంగుకు ఆల్గే కారణమని భావించారు. కానీ తర్వాతి పరిశోధనల్లో అది తప్పని తేలింది. 2017లో అలాస్కా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రాడార్ సాయంతో గ్లేసియర్‌లోని రహస్య మార్గాలను గుర్తించారు. ఒత్తిడికి గురైన ఉప్పునీరు ఆ మార్గాల గుండా పైకి వచ్చి బ్లడ్ ఫాల్స్‌గా బయటపడుతుందని వెల్లడించారు. తాజాగా 'అంటార్కిటిక్ సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం మరో కీలక విషయాన్ని బయటపెట్టింది. గ్లేసియర్‌లో ఏర్పడే చిన్న చిన్న పగుళ్ల ద్వారానే ఈ ఉప్పునీరు అప్పుడప్పుడు బయటకు వస్తోందని పరిశోధకులు గుర్తించారు. దీంతో శతాబ్దకాలంగా కొనసాగుతున్న ఈ ప్రకృతి రహస్యానికి మరింత స్పష్టత లభించింది.

### సూర్యకాంతి లేకుండానే జీవం

అంతకన్నా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఈ ఉప్పునీటిలో సూర్యకాంతి, ఆక్సిజన్ లేకుండా లక్షల ఏళ్లుగా సూక్ష్మజీవులు జీవిస్తున్నాయి. కాంతి లేకుండానే రసాయన చర్యల ద్వారా అవి జీవిస్తుండటం శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తోంది. భూమి వెలుపల మంచుతో కప్పి ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలపై కూడా ఇలాంటి పరిస్థితుల్లో జీవం ఉండే అవకాశాలను అర్థం చేసుకోవడంలో ఈ పరిశోధన కీలకంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

## అమర్‌నాథ్ యాత్ర తొలి బృందానికి చందర్‌కోట్‌లో ఘన స్వాగతం

**మొదటిపేజీ తరువాయి -** సంస్థలు కలిసి యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపి, వారి యాత్ర ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ (డీకేఆర్ రేంజ్) సర్గున్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ఎస్ఎస్పీ ట్రాఫిక్ రాజా ఆదిల్ హమీద్‌తో పాటు పలువురు సీనియర్ సివిల్, పోలీసు అధికారులు పాల్గొన్నారు. జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఉదయం యాత్రికుల కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించిన తర్వాత, చందర్‌కోట్ వారికి మొదటి ప్రధాన విరామ కేంద్రంగా నిలిచింది. యాత్రికులకు ఆహారం, తాగునీరు, ఇతర అత్యవసర సేవలు అందించేందుకు ఇక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యాత్రికుల భద్రత, సంక్షేమం, ప్రయాణం సాఫీగా సాగేందుకు జిల్లా యంత్రాంగం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. పోలీసు, ఆర్మీ, సీఏపీఎఫ్, ట్రాఫిక్ పోలీసు, ఆరోగ్య శాఖ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సేవలు వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ పటిష్ఠమైన చర్యలు తీసుకుంది. రాంబన్ జిల్లాకు ఉన్న ఆతిథ్య సంప్రదాయానికి ఈ స్వాగత కార్యక్రమం అద్దం పడుతోంది. దేశవ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు ఈ వార్షిక యాత్రను ఒక మధురమైన అనుభూతిగా మార్చడంలో భాగస్వాములందరి సమష్టి నిబద్ధతను ఇది తెలియజేస్తోంది.

### యాత్ర నేపథ్యం.. వివరాలు

భారతదేశంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్ర యాత్రలలో శ్రీ అమర్‌నాథ్ యాత్ర ఒకటి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో సుమారు 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహను సందర్శిస్తారు. ఇక్కడ సహజంగా ఏర్పడిన మంచు శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ మంచు లింగం శివుని ప్రతీకగా భక్తులు భావిస్తారు. ఈ ఏడాది 57 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర జులై 3న అధికారికంగా ప్రారంభమై, రక్షా బంధన్ పర్వదినం రోజున అంటే ఆగస్టు 28న ముగుస్తుంది. అనంతనాగ్ జిల్లాలోని సంప్రదాయ 48 కిలోమీటర్ల నున్వాన్-పహల్గామ్ మార్గం, అలాగే గందర్‌బల్ జిల్లాలోని తక్కువ దూరంతో నిటారుగా ఉండే 14 కిలోమీటర్ల బల్తాల్ మార్గం ద్వారా ఏకకాలంలో యాత్ర కొనసాగుతుంది. యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా ఆన్‌స్పాట్ రిజిస్ట్రేషన్, ఆర్ఎఫ్ఐడీ కార్డుల జారీ, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి పనులను పూర్తి చేశారు. నివేదికల ప్రకారం, ఈ యాత్ర కోసం ఇప్పటివరకు 3.5 లక్షల మందికి పైగా భక్తులు నమోదు చేసుకున్నారు. రద్దీని నియంత్రించేందుకు రోజువారీ యాత్రికుల సంఖ్యపై పరిమితులు విధించారు.

## చర్చకు పిలిచి మొహం చాటేశారు

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ పోరు తీవ్రరూపం దాల్చింది. గురుకుల పాఠశాలల టెండర్లు, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరిన మంత్రి జూపల్లి కృష్ణారావు, తీరా సమయం వచ్చేసరికి వెనకడుగు వేశారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం చర్చ కోసం తాము తెలంగాణ భవన్‌కు చేరుకున్నా, మంత్రి రాకపోవడంపై ఆయన మండిపడ్డారు. గురువారం హరీశ్ రావు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అదే సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గన్ పార్క్ వద్ద ఉన్నారన్న సమాచారంతో వారు అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య స్వల్ప తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. "చర్చకు రమ్మని సవాల్ విసిరింది వాళ్లే, తీరా మేము వస్తే పోలీసులను ప్రయోగించి అడ్డుకోవడం చూస్తుంటే, టెండర్లలో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే వారు పారిపోయారని స్పష్టమవుతోంది" అని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్ర అప్పు రూ. 8 లక్షల కోట్ల నుంచి రూ. 7 లక్షల కోట్లకు ఎలా తగ్గిందో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ఖాళీ కుర్చీ వేసి వేచి చూశారు. పోలీసుల చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ మంత్రులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు బహిరంగ చర్చకు సవాళ్లు విసురుకున్నారు.

## బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి -** కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకా రులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేస ుకున్నాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## చుంచుపల్లి మండలం రాంపురం గ్రామంలో అధ్వానంగా మారిన అంతర్గత రహదారి - ప్రజల తీవ్ర ఇబ్బందులు



**చంద్రుగొండ ప్రతినిధి జూలై 01(వార్త సంధ్య) :** చుంచుపల్లి మండలం రాంపురం గ్రామంలోని ఒక అంతర్గత వీధి వర్షాల కారణంగా పూర్తిగా బురదమయంగా మారింది. రహదారిపై నీరు నిల్వ ఉండటంతో స్థానికులు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షం కురిసిన ప్రతిసారి రోడ్డంతా బురదగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా పోతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, రహదారి సరిగా లేకపోవడం వల్ల మురుగు నీరు నిల్వ ఉండి దోమలు పెరిగే ప్రమాదం కూడా ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత గ్రామ పంచా యతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారిని మరమ్మతు చేయడంతో పాటు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చుంచుపల్లి మండలం రాంపురం గ్రామంలో డ్రైనేజీ నిర్లక్ష్యం.. వర్షాకాలంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు





**చంద్రుగొండ ప్రతినిధి జూలై 01(వార్త సంధ్య):** చుంచుపల్లి మండలం రాంపురం గ్రామంలో ప్రధాన వీధి పక్కన ఉన్న డ్రైనేజీ కాలువలు పూర్తిగా పూడిపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లకుండా నిల్వ ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రహదారి వెంట ఉన్న కాలు వల్లో మట్టి, చెత్త, కలుపు మొక్కలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీంతో వర్షాలు కురిసిన సమయంలో నీరు రోడ్లపైకి చేరి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. స్థానికుల కథనం ప్రకారం, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. డ్రైనేజీ శుభ్రపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త కాలువ నిర్మాణం చేపట్టి వర్షాకాలం ముగిసేలోపు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరు తున్నారు.

ప్రజల విజ్ఞప్తి: సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచి, నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు

**ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 02 (వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని? https://iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులు తమ ఎస్ఎస్సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్‌లను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని ఆధార్‌లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్‌మన్ సివిల్, కోపా, ?ఏటీసీ ట్రేడ్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, సీఎన్సీ మెషీనింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ,ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని,?అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చునని, రామగుండం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 12 సంవత్సరాల క్రితం భూదాన్ బోర్డు 62 ఎకరాల 7 గుంటల బో భూదాన భూమిలో 1895 మంది పేదలకు బోర్డు పట్టాలు ఇచ్చిందని 62 ఎకరాల ఏడు గంటల భూదాన్ భూమిని హద్దుతెరిచిందని తక్షణమే బోర్డ్ భూమి ఉన్నవారికి అప్పగించాలని గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రయ్య పగడ డిమాండ్ చేశారు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 2 :** గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కూలికి వేసిన ఇళ్లను కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 24వ తేదీన కూల్చివేసిన 11 10 ఇళ్లకు నష్టపరిహారంగా అక్షరాల 25 కోట్ల 37 లక్షల 84 వేల 88 సున్నా రూపాయలు మొత్తం ప్రభుత్వం పాయ సొంతదారులకు చెల్లించాలని ఆయన కోరారు ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం 31 మంది పేర్లను గుర్తించి నివసిస్తున్న 273 బండి పక్క లెక్క ప్రకారం కూడా విమర్శించారు273 మంది అర్హులైతే ఇళ్లను నేలమట్టం చేయడం ఎంతవరకు చదవమని ఆయన ప్రశ్నించారు తమ కార్యకర్తల పైన మహిళా కార్యకర్తల మీద పెట్టిన అక్రమ కేసులన్నీ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు స్వాధీనం చేసుకున్న సొంత వాహనాలను వెంటనే వారికి అప్పగించాలని భూదాన భూములన్ని వివరాలను ప్రభుత్వం ప్రకటించి ఆ భూలో అక్రమంగా కబ్జాదారులను తొలగించి భూమిలేని నిరుపేదలకు ఇళ్లను ఇవ్వాలని ఆయన కోరారు ఈ సమావేశంలో డాక్టర్ మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు గంట లింగయ్య యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగించారు

## తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పల్లె నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో కలిసి ఘనంగా సన్మానం చేసిన సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 2 :** తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావును సూర్యపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తల్ల మల్ల హసేన్ ఘనంగా సత్కరించారు తమ అసో సియేషన్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## అశ్వారావుపేట ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**చంద్రుగొండ ప్రతినిధి జూలై: 01(వార్త సంధ్య) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ వార్డును సందర్శించి మూడు షిఫ్టుల్లో రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బందిఅంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి అశ్వారావుపేట గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం అందించాలని వార్డెన్కు సూచించారు. వసతి గృహంలో పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహం భవనం పైకప్పు నుంచి వర్షపు నీరు లీకేజీ అవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు. విద్యార్థులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా వెంటనే పైకప్పుకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో వసతి కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**అశ్వారావుపేటలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ - లబ్ధిదారులకు అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు**




**చంద్రుగొండ ప్రతినిధి జూలై: 02(వార్త సంధ్య):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక మంది అర్హులు రేషన్ కార్డులకు దూరమయ్యారని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులను గుర్తించి పెద్దఎత్తున కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లక్ష్యమని పేర్కొన్న ఆయన, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రేషన్ కార్డులు లేని అర్హ కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, యూత్ నాయకుడు జూపల్లి ప్రమోద్, టౌన్ అధ్యక్షుడు నంద్రు రమేష్, అల్లాడి వెంకట రామారావు, కౌన్సిలర్లు మిండా హరిబాబు, తిరుమలశెట్టి వెంకన్నబాబు, నార్లపాటి దివాకర్, షేక్ సైదు బాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**ప్రతిరోజు ఎక్స్‌రే నివేదికను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలి**

**ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలి**

**లిఫ్టులు,ఫ్యూమిగేటర్లు, కంప్యూటర్లు,రిఫ్రిజిరేటర్లు, ల్యాబ్ పరికరాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి**

**(రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 02(వార్త సంధ్య) :** గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్, అన్ని వార్డులు,ఇన్‌పేషెంట్ (ఐపీ) విభాగం, ప్రయోగ శాలలు, ఎక్స్‌రే విభాగం,ఆసుపత్రి ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లా డుతూ, ఆసుపత్రిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఎక్స్‌రే పరీక్షల నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌ను మాన్యువల్ ఆపరేషన్ విధానంలోకి మార్చేందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ) ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా ఆరు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన రెండు ఫ్యూమిగేటర్లు,రెండు కంప్యూటర్లు, రెండు రిఫ్రిజిరేటర్లు, ప్రయోగశాలలకు ఐదు యూపీఎస్‌లు, ఒక ప్రింటర్ కొనుగోలు చేసేలా టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు,ఆర్ఎంఓ కృపా బాయి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న చేపల చెరువులను పునరుద్ధరించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**చేపల పెంపకం ద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలి**

**మేడిపల్లిలోని చేపల చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 02(వార్త సంధ్య) :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం రామగుండం మండలంలోని మేడిపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపల పెంపకం కోసం ఏర్పాటు చేసిన ఏడు చేపల చెరువులు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. వాటిని పునరుద్ధరించి తిరిగి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. నిరుపయోగంగా ఉన్న చేపల చెరువులను పునర్జీవింపజేసి నిరుద్యోగ యువతకు చేపల పెంపకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. చేపల చెరువుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి,స్థానిక యువతను చేపల పెంపకంలో భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి, ఆదాయ వనరులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేపల పెంపకానికి అవసరమైన సాంకేతిక సహకారం, శిక్షణ, ఇతర ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించి, చెరువులను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు, సింగరేణి జీఎం-1 మేనేజర్ లలిత్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

**తుది దశలో స్థలాల సేకరణ**

**దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

**19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల వరకునిర్మాణం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 2. :** క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రతి పేద కుటుంబానికి ఇల్లు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# చంద్రుగొండ పంచాయతీలో బందెల దొడ్డి దుస్థితి..!

పశువులను ఎక్కడ కట్టాలి?





**చంద్రుగొండ ప్రతినిధి, జూలై 2:(వార్త సంధ్య) :** చంద్రుగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బందెల దొడ్డి దుస్థితి స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. పశువులను భద్రపరిచేందుకు ఉద్దేశించిన ఈ ప్రదేశానికి ఇప్పటికీ ప్రహరీ గోడలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్న గేదెలు, ఇతర పశువులను సురక్షితంగా ఉంచడం సాధ్యం కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బందెల దొడ్డి పరిసరాలు చెత్తకుప్పగా మారి అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోందని, పశువుల ఆరోగ్యానికి కూడా ఇది ముప్పుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తూ పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. బందెల దొడ్డికి ప్రహరీ గోడలు ఎందుకు నిర్మించలేదు? పశువులను భద్రంగా ఎక్కడ కట్టేస్తారు? చెత్త తొలగింపు, పరిశుభ్రత విషయంలో పంచాయతీ ఎందుకు నిర్లక్ష్యం చూపుతోంది? ప్రజాధనం వెచ్చించిన ఈ స్థలం నిర్వహణలో జాప్యానికి బాధ్యులు ఎవరు? ఈ సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బందెల దొడ్డికి రక్షణ గోడలు నిర్మించడం, పేరుకుపోయిన చెత్తను తొలగించడం, పశువుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు భేటీ



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి(వార్త సంధ్య) జూలై 2. :** రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ రోజు మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

# సచివాలయం లో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు.

పలు అంశాలపైన సీఎం కి వినతి పత్రాలు అందించిన ఎంఎల్ ఏ లు..



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 2.:** ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి.. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం తో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలి.. గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలి.. ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలి.. ముఖ్యమంత్రి ని కలిసిన అశ్వరావుపేట ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్ రావు,ఖానాపూర్ ఎంఎల్ ఏ వెడ్మ బొజ్జు.. సమావేశం లో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్,అజారుద్దీన్ .

# మంథని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్




**మంథని, జులై 02(వార్త సంధ్య) :** మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నీ అకస్మకంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్. రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ నీ అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని అన్నారు. ప్రతి వార్డు లలో తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయల సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల మరియు అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించక పోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 02(వార్త సంధ్య) :** పాలకుర్తి మండలం జయ్యారం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మం డలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వ హించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించక పోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించక పోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందు బాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచా యతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణ యిం చినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడ రాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# టెండర్ ముగిసినా సృజన్ వాటర్ ప్లాంట్ కొనసాగింపేంటి..?

చంద్రుగొండలో ప్రజల ఆగ్రహం

టెండర్ పూర్తయిన తర్వాత కూడా ప్లాంట్ నిర్వహణపై ప్రశ్నలు

అనుమతి ఎవరిది..? అధికారుల మౌనం ఎందుకు..?

ప్రభుత్వ ఆస్తులు, టాయిలెట్ల వినియోగంపైనా అభ్యంతరాలు

పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజల డిమాండ్





**చంద్రుగొండ ప్రతినిధి, జూలై 02 (వార్త సంధ్య) :** చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సృజన్ వాటర్ ప్లాంట్ నిర్వహణపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌కు సంబంధించిన ప్రభుత్వ టెండర్ గడువు ముగిసినప్పటికీ, అదే సంస్థ లేదా వ్యక్తులు ఇప్పటికీ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టెండర్ పూర్తయిన తర్వాత ప్లాంట్‌ను కొనసాగించేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? కొత్త టెండర్ పిలిచారా? లేక అధికారికంగా గడువు పొడిగించారా? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన సమాధానం రావడం లేదని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదిస్తే "సెక్యూరిటీని అడగండి" అని చెబుతున్నారని, మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయం కూడా స్పష్టత ఇవ్వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ప్లాంట్ నిర్వహణలో ఉన్నవారు ప్రభుత్వ టాయిలెట్లను కూడా వినియోగిస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టెండర్ గడువు ముగిసిన తర్వాత కూడా ప్లాంట్ కొనసాగడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా? లేక నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అనుమతులు ఇచ్చారా? అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత శాఖలు పూర్తి వివరాలు వెల్లడించి, అవసరమైతే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మహాత్మా గాంధీ పేరు మార్చడం దుర్మార్గం

కేంద్రంపై సిపిఐ మండిపాటు

జాతిపితను అవమానించిన మోదీ ప్రభుత్వం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 02 (వార్త సంధ్య) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడమేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా తీవ్రంగా విమర్శించారు. గురువారం భద్రాచలంలోని రాఘవ నిలయం రెడ్ల సత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, బడ్జెట్‌లో నిధులు తగ్గించడంతో పాటు రాష్ట్రాలవారీగా వేర్వేరు వేతనాలు చెల్లించడం అన్యాయమన్నారు. దేశ ప్రజలందరికీ ఒకే విధమైన ఉపాధి హామీ, సమాన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలని కోరారు. ఈ అంశంపై ఎన్నో ఉద్యమాలు, పాదయాత్రలు చేసినప్పటికీ సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రంతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. భద్రాచలం అభివృద్ధిని గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రామాలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే ఆ నిధులను నాణ్యతతో వినియోగించాలని కోరారు. గోదావరి వరదల దృష్ట్యా అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి పట్టణాన్ని వరద ముప్పు నుంచి రక్షించాలని, లోతట్టు ప్రాంత ప్రజలకు ఎత్తైన ప్రదేశాల్లో శాశ్వత గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2022 వరదల సమయంలో ఇచ్చిన హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. పోడు భూములు, భూ హక్కుల సమస్యల పరిష్కారానికి వామపక్ష పార్టీలు ఐక్యంగా ఉద్యమిస్తున్నాయని, ఈ నెల 6న "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ప్రతి పేదవానికి ఇల్లు -- ప్రతి గుడిసెకు పట్టా" నినాదంతో ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో ఇంకా సుమారు 2.40 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఆర్ఎఫ్ఆర్ పట్టాలు ఉన్న భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, సాగు విషయంలో అటవీశాఖ ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ వంటి ప్రాజెక్టుల వల్ల స్థానిక రైతులకు ప్రయోజనం లేకుండా గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు కూడా సాగునీటి ప్రయోజనాలు కల్పించాలని కోరారు. జిల్లాలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలకు దిశానిర్దేశం చేసేందుకు ఈ నెల 7, 8, 9 తేదీల్లో భద్రాచలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, విశంశెట్టి పూర్ణచంద్రరావు, మువ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో భోజన నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలి

హోటళ్లు, రెస్టారెంట్లు, పర్మిట్ రూమ్‌లలో ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పరిశీలించాలి

నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 02(వార్త సంధ్య) :** జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాలు (కేజీబీవీలు), ఆదర్శ పాఠశాలలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు విధానాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని వైన్స్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలని తెలిపారు. పెద్ద ,పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలను తరచూ తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో నిర్ధారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన మార్పులు చేపట్టిన తర్వాత మాత్రమే తిరిగి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. మే 29 తేదీన మంథని మార్కెట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13వ తేదీన గోదావరిఖనిలోని డిస్టినేషన్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రత లోపాలను గుర్తించి రెస్టారెంట్లను మూసి వేయడం జరిగింది, ఆహార భద్రత అధికారుల తనిఖీ తరువాత రెస్టారెంట్లలో పరిశుభ్రమైన నాణ్యతమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టి తిరిగి జూన్ 4వ తేదీన శ్రీ సాయి రెస్టారెంట్, జూన్ 30వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రెస్టారెంట్లు తిరిగి ప్రారంభించడానికి అవసరమైన అనుమతులు జారీ చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిఆర్డిఓ కాలిందిని, డిఎంహెచ్వో డాక్టర్ పవిత్ర, ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ లైబ్రరీని సందర్శించిన సామల అశోక్ బృందం

- కనీస వసతులు కరువయ్యాయని ఆగ్రహం

- విద్యార్థులకు అందుబాటులోకి లైబ్రరీని తీసుకురావాలని డిమాండ్



**మంథని జులై 02 (వార్త సంధ్య) :** మంథని పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని (లైబ్రరీ) బీజేపీ మంథని టౌన్ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు గురువారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా సోమల అశోక్ మాట్లాడుతూ గ్రంథాలయంలోని వసతులను, అక్కడి పరిస్థితులను వారు క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. ఎంతో మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు, పాఠకులకు విజ్ఞానాన్ని అందించాల్సిన మంథని లైబ్రరీ నేడు తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

లైబ్రరీ పరిసరాలు లోపలి పరిస్థితులపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుంచి లైబ్రేరియన్ రిక్రూట్ కాకపోవడం, పాడైపోయిన కంప్యూటర్లు, పట్టుమని పది మంది కూడా కూర్చోలేనంత స్థలం, ఆన్ డిమాండ్ బుక్ లో విద్యా ర్థులు, నిరుద్యోగులు ఎన్నిసార్లు నివేదనలు పెట్టుకున్న కావలసిన బుక్కులను, జర్నల్స్ ని ఆర్టికల్స్ ని అందించకపోవడం శోచనీయమన్నారు. లైబ్రరీ భవనం వెలుపల, ప్రహరీ లోపల భారీగా పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు పెరిగిపోయి కనీసం నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారైందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనం చుట్టూ ఇటుకల పెంటలు, చెత్తాచెదారం పేరుకుపోయిందని పాములకు స్వర్గధామంలా ఉందని మండిపడ్డారు. పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూర్చోవడానికి సరైన హాల్, కుర్చీలు, బల్లలు లేవని, కనీస సదుపాయాలు కూడా కరువయ్యాయన్నారు. ప్రభుత్వం లైబ్రరీ చైర్మన్ తక్షణమే స్పందించి మంథని ప్రభుత్వ గ్రంథాలయానికి నిధులు మంజూరు చేసి, పెరుగుతున్న విద్యార్థుల నిరుద్యోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని వీరికి అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి పార్వతీ విష్ణువు స్థానిక నాయకులు, కార్యకర్తలు, లైబ్రరీకి వచ్చే పాఠకులు పాల్గొన్నారు.

# రంగా రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా సీతారామరాజు వడ్డేపల్లి మర్యాదపూర్వక కలయిక



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** రంగారెడ్డి జిల్లా (అర్బన్) భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన సీతారామరాజు.. ఈరోజు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు, సీతారామరాజును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఓబీసీ వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత ప్రాధాన్యత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. పార్టీ నూతన బాధ్యతలను స్వీకరించిన సీతారామరాజు జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు వీరయ్య చారి, గోపాల్ రావు, అక్కినపల్లి సాయి, నర్సింగ్, శివా చారి తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన అడుగుల భజన




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 2.:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న తెలం గాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 93వ రోజు (02-07-2026) రవీంద్ర భారతి, పాల్కురికి సోమన్న మూల వేదిక మరోసారి జానపద కళల వైభవానికి నిల యంగా మారింది. తెలంగాణ సంస్కృతి, సం ప్రదా యాల సౌర భాన్ని ప్రతి బింబించే అడుగుల భజన వికారాబాద్ జిల్లా బాపురం శ్రీకాంత్ బృందం అద్భుత ప్రతిభ ప్రేక్షకు లను మంత్రముగ్ధులను చేయగా, సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. కళాకారులు..శ్రీకాంత్, కృష్ణ, మణికంఠ, వినయ్, గణేష్, కిరణ్, సాయికుమార్, రాంచరణ్, శ్రీశైలం, అర్జున్, సందీప్, మహేష్, విష్ణు, సాయిరాం, వినోద్ వినయ్...పాల్గొన్నారు.. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నర్సింహా రెడ్డి, ఐఏఎస్ సహాయ సంచాలకులు పి. నర్సింలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. విజయ్ కుమార్ కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే సాంస్కృతిక సలహా మండలి సభ్యులు ముచర్ల దినకర్, పల్లె నర్సింహ్మ కార్యక్రమంలో పాల్గొని కళాకారులను అభినందించారు.ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు "ప్రభాత బేరి" గీతాలతో పాటు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి సభలో ఉత్తేజభరితమైన వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి విద్యానందాచారి శ్రీనివాస రాజులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

## గొట్టిముక్కల పద్మారావుకు ఘన నివాళి



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** దివంగత ప్రముఖ రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు దశదిన కార్యక్రమం గురువారం వివేకానంద నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో మరియు పార్టీ పరంగా పద్మారావు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పద్మారావుకు అంజలి ఘటించారు.

## కాంగ్రెస్ కూకట్‌పల్లి కెపిహెచ్‌బి డివిజన్ ప్రెసిడెంట్‌గా దెంది అరవింద్ రెడ్డి నియామకం



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్ , కూకట్‌పల్లి ఇంచార్జి కమ్మ కార్పొరేషన్ అధ్యక్షుడు బండి రమేష్ అధ్యక్షతన కీలక ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో సంప్రదింపులు జరిపిన అనంతరం, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ల ప్రెసిడెంట్ల నియామకాలను ఖరారు చేశారు.

?ఈ నియామకాల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ (డివిజన్ నెం. 252) ప్రెసిడెంట్‌గా దెంది అరవింద్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకాలు తక్షణమే అమలుల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన డివిజన్ ప్రెసిడెంట్లు అందరూ క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి శ్రమించాలని మరియు సంస్థాగత నిర్మాణానికి కట్టుబడి పనిచేయాలని బి. మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు

## నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లో శాంతినగర్ డివిజన్లో ఎన్విరాన్మెంట్ ఫామ్ ని ఇంటింటికి వెళ్లి ఎక్స్ప్లెయిన్ చేసి డోర్ టు డోర్ ఇవ్వడం జరిగింది



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూలై : 2 :** ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ బి ఎల్ ఓ సాయి కృష్ణ తో కలిసి ఇరు పార్టీలు కాంగ్రెస్ బీజేపీ . బి ఎల్ ఓ దాసరి ప్రసాద్ కాంగ్రెస్ బి ఎల్ వో.ప్రకాష్ సింగ్ ఔదేశ్ శర్మ కలిసి సయ్యద్ ఫసి హుస్సేన్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పాల్గొనడం జరిగింది ఏనుమేరేషన్ ఫామ్ ఇవ్వడం జరిగింది

## ఆదివాసీల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలి

### ప్రతి గిరిజన నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోరిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**చంద్రుగొండ ప్రతినిధి జూలై: 02(వార్త సంధ్య) :** రాష్ట్రంలోని గిరిజన, ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని, ప్రతి గిరిజన నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి ను కోరారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజన ఎమ్మెల్యేల బృందంతో కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో , , , తో పాటు మంత్రులు , , పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లోని పేద గిరిజన కుటుంబాలకు గృహాల కల్పన కోసం ప్రతి గిరిజన నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే, ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న అర్హులైన గిరిజన రైతులకు పోడు భూములపై వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇందిర గిరి జల వికాసం పథకం ద్వారా సాగునీటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ స్థాయి వరకు అప్‌గ్రేడ్ చేయాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించేందుకు ఐటీడీఏలను ఆర్థికంగా, పరిపాలనాపరంగా మరింత బలోపేతం చేయాలని కూడా ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. గిరిజన ఎమ్మెల్యేల వినతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్వీకరించారని, సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి దశలవారీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వెల్లడించారు. అశ్వారావుపేటతో పాటు రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ‘ఈగల్’ 30 రోజులు కష్టపడి పట్టుకుంటే - పోలీసుల నుంచి 5 నిమిషాల్లో తప్పించుకున్నాడు



పోలీసులు ఎన్నో విధాలుగా వెతికి నిందితులను పట్టుకుంటుంటారు. నిందితులు తమ అతి తెలివి ప్రదర్శించి జైలు నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలాంటివి సినిమాల్లో చూస్తుంటాం. అయితే అప్పుడప్పుడు నిజ జీవితంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుంటాయి. నార్సింగి పీఎస్? పరిధిలోని ఈ ఘటనే ఇందుకు నిదర్శనం. తెలంగాణ ఈగల్? నెల రోజుల పాటు ఎంతో శ్రమించి పట్టుకున్న నిందితుడు పారిపోయాడు. నార్సింగి పోలీసుల కళ్లుగప్పి 5 నిమిషాల్లో పరారయ్యాడు. కడుపు నొప్పి వస్తోందంటూ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని నిందితుడు కట్టుకథ చెప్పాడు. ఆ తర్వాత పోలీస్?స్టేషన్?లోని శౌచాలయం వెంటిలేటర్? నుంచి బయటకు దూకి పారిపోయాడు. ఈ ఘటన నార్సింగి పోలీస్? స్టేషన్?లో మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. కస్టడీలో ఉన్న వ్యక్తి తప్పించుకోవడాన్ని పోలీస్ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. హైదరాబాద్?లోని అత్తాపూర్?కు చెందిన సయ్యద్ ముజఫర్ అలీ (28) చిన్నతనంలోనే దారి తప్పాడు. డబ్బు కోసం అడ్డదారులు తొక్కడం ప్రారంభించి గంజాయికి అలవాటుపడ్డాడు. సొంతంగా హ్యాషిష్? ఆయిల్ విక్రయించడం చేసేవాడు. నిందితుడు జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ తన దందాను మాత్రం ఆపలేదు.

శౌచాలయం నుంచి పారిపోయిన నిందితుడు

హ్యాషిష్ ఆయిల్ స్వాధీనం : ఇటీవల కాలంలో కొందరు మత్తు పదార్థాల వినియోగదారులను పోలీసులు పట్టుకున్నారు. అయితే వారికి ముజఫర్ అలీ వాటిని సరఫరా చేసినట్లు గుర్తించారు. దాదాపు 30 రోజులుగా నిందితుడి కదలికల మీద దృష్టి సారించిన తెలంగాణ ఈగల్, మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుంది. 940 గ్రాముల హ్యాషిష్? ఆయిల్? స్వాధీనం చేసుకుంది. ముజఫర్ అలీని కొద్దిసేపు విచారించిన అధికారులు, అనంతరం నార్సింగి ఠాణాలో అప్పగించారు. బుధవారం రిమాండ్?కు తరలించాల్సి ఉంది. శౌచాలయం నుంచి పరారైన నిందితుడు : అయితే ముజఫర్ అలీని ఉంచిన ఠాణాలో శౌచాలయంలో వెంటిలేటర్ మరమ్మతుకు గురైనట్లు నిందితుడు గుర్తించాడు. మొదట కడుపు నొప్పి వస్తుందని సిబ్బంది ముందు నటిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కోరాడు. పోలీసులు నిజమేనని భావించడంతో జైలు గది నుంచి బయటకు తీసుకుని వచ్చారు. అనంతరం మూత్ర విసర్జన కోసమంటూ నిందితుడు శౌచాలయంలోకి వెళ్లాడు. వెంటిలేటర్?కు అద్దాలు లేకపోవడంతో అందులోంచి దూకి పారిపోయాడు. ముజఫర్? తప్పించుకోవడానికి గల కారణాలేంటని పోలీసులు ఆరా తీస్తున్నారు. ఠాణా పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై పోలీస్ అధికారులు ఆగ్రహంగా ఉన్నారు. డ్రగ్స్ దందాలో భాగస్వామ్యమున్న నిందితుడి తల్లి రహిమున్నీసా, సోదరుడు సయ్యద్? మహ్మద్ మదర్ అలీలను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు.

## తెలంగాణలో ఎన్యూమరేషన్ - జనం పరేషాన్ : పత్రాల పంపిణీ, నింపడంలో గందరగోళం



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బూత్? లెవల్? ఆఫీసర్లు ప్రస్తుతం ఇంటింటికీ ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుండగా బుధవారం నాటికి 2,36,16,159 (69.82శాతం) గణన అప్లికేషన్లు అందించినట్టు అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. హైదరాబాద్‌లాంటి నగరాల చోట్ల అయితే ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ చాలా తక్కువగా జరిగినట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల బీఎల్‌వోల నుంచి గంపగుత్తగా బీఎల్‌ఏలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. రాష్ట్రంలో జూన్ 25న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రారంభం కాగా స్వీకరణకు జులై 24 వరకు గడువుగా పెట్టారు. మొదటి వారంలో ఓటర్లందరికీ పంపిణీ చేసి, మిగతా మూడు వారాల్లో నింపిన అప్లికేషన్ ఫారాలను తీసుకోవాలని బీఎల్‌వోలకు ఎన్నికల అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి.

ఓటు గల్లంతు అవుతుందేమోనని భయం : అయితే మొదటగా పత్రాలు ఎలా నింపాలో ఓటర్లకు వివరించడంలో పలువురు పోలింగ్ బూత్ అధికారులు పూర్తిగా అయోమయానికి గురవుతున్నారు. సందేహాల నివృత్తి కోసం వారికి ఫోన్ చేసినా ఏ మాత్రం స్పందించడం లేదని జనాలు చెబుతున్నారు. 2002 ఓటరు కార్డుకు అనుగుణంగా వివరాలు పూరించాలనే నిబంధన ఉంది. దీని కారణంగా ఓటరు కార్డులో పేరు, చిరునామా వంటివి తప్పుగా ఉన్నవారు మళ్లీ అదే విధంగా నమోదు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దాదాపు రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి దాపురించింది. ఫారంలో ఏ చిన్న పొరపాటు దొర్లినా ఓటు గల్లంతు అవుతుందనే భయం పత్రాల భర్తీ ప్రక్రియను మరింత ఆలస్యం చేస్తోంది.“మా కుటుంబంలో నేను, నా భార్య, కుమార్తె ముగ్గురం ఉంటాం. బీఎల్‌వోల వద్ద ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని వివరాలు నింపాను. తప్పులు ఉన్నాయి అని నిస్సందేహంగా తిరస్కరించారు తప్ప అసలు నింపే విధానం ఏంటి? అని ఎన్నిసార్లు అడిగినా చెప్పలేదు” – అరవింద్, కోటగల్లి, నిజామాబాద్

బీఎల్‌వోలకు మరోసారి శిక్షణ : రాష్ట్రంలో ఈ సర్? ప్రక్రియలో మొత్తం 35,985 మంది బీఎల్‌వోలు ఉన్నారు. సర్వే ప్రారంభంకాక ముందే మండల స్థాయిలో వీరికి ట్రైనింగ్ ఇచ్చారు. అదేసమయంలో వీరు ఇతర విధులు కూడా నిర్వర్తించడంతో సరిగా హాజరు కాలేకపోయారు. హాజరైన వారిలోనూ పలువురికి ఎన్యూమరేషన్ పత్రం నింపడంపై పూర్తిస్థాయిలో అవగాహన లేదు. పత్రాన్ని ఎలా నింపాలని ఓటర్లు అడిగినప్పుడు పలువురు ఏం చెప్పాలో తెలియక తికమకపడుతున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలకు మరోసారి ట్రైనింగ్ ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం సూచించింది. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లను చూస్తున్నారు.

“ఒక ఇంట్లో ఉండే కోడళ్ల ఓట్లకు వారి తల్లిదండ్రుల ఓటరు గుర్తింపు కార్డులు అడుగుతున్నారు. అవి సేకరించాలంటే మాకు చాలా ఇబ్బందికరంగా ఉంది. భర్తకు సంబంధించిన ఓటరు ఐడీ నంబరు ప్రామాణికంగా తీసుకుంటేనే చాలా వెసులుబాటు ఉంటుంది” – బి.వెంకటయ్య, మల్లెబోయినపల్లి

పరిశీలనలో వెలుగుచూసిన విషయాలు:-

ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేషన్ అప్లికేషన్లు ఇవ్వాల్సిన బీఎల్‌వోలు ఏదో ఒక చోట కూర్చొని అందరిని అక్కడికి వచ్చి తీసుకోవాలని పిలుస్తున్నారు.

జీవనోపాధి కోసం గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు సేకరించడం చాలా క్లిష్టంగా మారుతోంది. ఉత్తర తెలంగాణలో పలు జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉత్పన్నమవుతోంది. పల్లెల్లో వ్యవసాయం, కూలి పనులకు వెళ్తున్న వారికోసం ఉదయం 6 నుంచి 9, లేదా రాత్రి వేళల్లో ఇంటింటికీ వెళ్లాల్సి వస్తోందని బీఎల్‌వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉండే చోట పగలు ఇళ్లకు తాళాలు వేసి ఉంటున్నాయి. సాయంత్రం వేళ వెళితేగానీ ఓటర్లను కలుసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. యాప్‌లో వివరాలు సరిపోలడానికి వయసు కీలకం అవుతోంది. 2002 నాటి వయసుకు, ప్రస్తుతానికి 22 నుంచి 23 సంవత్సరాల వ్యత్యాసం కచ్చితంగా సరిపోలితేనే యాప్ వివరాలను తీసుకుంటుంది. లేనిపక్షంలో వెంటనే తిరస్కరణకు గురవుతోంది.“మాకు చదవటం, రాయటం ఏ మాత్రం రాదు. ఎన్యూమరేషన్ పత్రాన్ని ఎలా నింపాలో తెలియదు. మీకు తెలిసివాళ్లతో వివరాలు రాయించండి లేదా పదిహేను రోజులయ్యాక మేమే వస్తామని సిబ్బంది చెప్పి వెళ్లారు. దీంతో ఆ ఫారాన్ని ఇంట్లోనే భద్రంగా పెట్టాం”

## డేటా సెంటర్?కి సింహాచలం భూములు - నోటీసులు ఇచ్చిన హైకోర్టు



: సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాల భూమిని ‘హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్’కు బదిలీ చేయడంపై పర్యావరణవేత్త, ‘జల్ బిరాదరి’ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. మున్సిపల్ పరిపాలన, రెవెన్యూ, పర్యావరణ దేవాదాయ శాఖల ముఖ్య కార్యదర్శులు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ కార్యదర్శి, పీసీబీ , ఏపీఐఐసీ , దేవాదాయ శాఖ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, హైపర్ స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్ సంస్థలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, న్యాయమూర్తి చల్లా గుణరంజన్లతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది . ఈ భూ కేటాయింపులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. విశాఖపట్నం రూరల్ మండలంలోని అడవివరం, ముదసర్లోవ గ్రామాల పరిధిలో ఉన్న సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాల భూమిని, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను ఉల్లంఘించి సదరు కంపెనీకి బదిలీ చేశారని ఈ పిటిషన్‌లో ఆరోపించారు. పిటిషనర్ తరపున వాదించిన న్యా యవాది చల్లా అజయ్ కుమార్, ఈ భూ బదిలీ దేవాదాయ చట్టంలోని సెక్షన్ 80(1)(ఎ)కి విరుద్ధమని పేర్కొన్నారు. డేటా సెంటర్ కోసం ప్రతిపాదించిన స్థలం కంబాలకొండ వన్యప్రాణుల అభయారణ్యం నుంచి కేవలం 860 మీటర్ల దూరంలోనే ఉందని ఆయన తెలిపారు. ఆ భూములను తిరిగి సింహాచలం దేవ స్థానానికి అప్పగించేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. అభ్యంతరాలు ఉంటే ఎన్‌జీటీ (చీ+ు)ని ఆశ్రయించండి : రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. భూ బదిలీ విషయంలో పిటిషనర్‌కు అపోహ ఉందని పేర్కొన్న ఆయన, ఆ భూమిని లీజు ప్రాతి పదికన డేటా సెంటర్ పార్క్ కోసం కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతులు భూ కేటాయింపులను ఒకే పిటిషన్‌లో సవాలు చేయ లేమని ఆయన వాదించారు. పర్యావరణ చట్టాలను ఉల్లంఘించి అనుమతులు మంజూరు చేశారనే ఆందోళనలు ఉంటే, ఆ విషయాన్ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందు సవాలు చేయాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలతో కూడిన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ఆయన సమయం కోరారు.

## తెలంగాణలోని నిరుద్యోగులకు తీపి కబురు.. ఇంటర్వ్యూలు లేకుండానే 984 వర్సిటీ ఉద్యోగాల భర్తీ

**మూడు విశ్వవిద్యాలయాల్లో**

**984 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం**

**నియామక ప్రక్రియలో ఇంటర్వ్యూ విధానాన్ని**

**పూర్తిగా రద్దు చేస్తూ కీలక నిర్ణయం**

**కేవలం రాతపరీక్ష, మెరిట్ ఆధారంగానే**

**అభ్యర్థుల ఎంపిక జరగాలని సీఎం ఆదేశం**

**అక్రమాలకు తావులేకుండా పోస్టుల భర్తీకి ఈ నిర్ణయం**

**ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగ అభ్యర్థులు, విద్యావేత్తల నుంచి హర్షం**

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు, విద్యావంతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలోని మూడు ప్రతిష్టాత్మక వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 984 అధ్యాపక, ఇతర పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. ఈ నియామక ప్రక్రియలో అత్యంత కీలకమైన మార్పునకు శ్రీకారం చుడుతూ, ఇప్పటివరకు ఉన్న ఇంటర్వ్యూ విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇకపై కేవలం రాతపరీక్షలో సాధించిన మార్కులు, అకడమిక్ మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్‌ఏయూ), కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ), పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం (పీవీఎన్‌ఆర్‌టీవీయూ)లలో ఈ నియామకాలు చేపట్టనున్నారు. వ్యవసాయ శాఖపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. నియామక ప్రక్రియలో పారదర్శకతను పెంచడం, ఎలాంటి అవినీతి, సిఫార్సులకు తావులేకుండా చూడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రూప్-1 వంటి ఉన్నతస్థాయి ఉద్యోగ నియామకాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే విధానాన్ని విశ్వవిద్యాలయాల నియామకాల్లోనూ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

భర్తీ కానున్న పోస్టుల వివరాలు

ప్రభుత్వ నిర్ణయంతో మూడు వర్సిటీల్లో నియామకాల ప్రక్రియ వేగవంతం కానుంది. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తమ పరిధిలో 550 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఇంటర్వ్యూలు లేకుండా కేవలం రాతపరీక్ష మార్కుల ఆధారంగానే ఈ పోస్టులను భర్తీ చేసేందుకు త్వరలోనే కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని వర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య తెలిపారు.మరోవైపు కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇప్పటికే 140 పోస్టుల (79 అసిస్టెంట్ ప్రొఫెసర్, 44 అసోసియేట్ ప్రొఫెసర్, 17 ప్రొఫెసర్) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, ఆ ప్రక్రియలో కూడా ఇంటర్వ్యూలను మినహాయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక, పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలో బ్యాక్‌లాగ్, కొత్త ఖాళీలతో కలిపి మొత్తం 294 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు కూడా కొత్త నిబంధనే వర్తిస్తుంది.

అభ్యర్థులు, విద్యావేత్తల హర్షం

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై నిరుద్యోగ అభ్యర్థుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇంటర్వ్యూల పేరుతో జరిగే అవకతవకలకు, సిఫార్సులకు చెక్ పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు లభించే అవకాశం కలగడం వల్ల గ్రామీణ, పేద నేపథ్యం ఉన్న అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని విద్యావేత్తలు సైతం అభిప్రాయపడుతున్నారు. సంబంధిత విశ్వవిద్యాలయాల బోర్డులు త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి సిలబస్, పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాయి.

## తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

### డిజిటల్ ఫోటో ఫ్రేమ్

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫోటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫోటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

### పూలుజి

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

### మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?

**ఈ-కార్ట్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**

మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం.

## రోజుకు ఎంత 'వంట నూనె' వాడాలో తెలుసా

**నిపుణులు ఏమంటున్నారంటే!**

**వంట నూనెను అధికంగా వినియోగిస్తున్న ప్రజలు , తగ్గించకపోతే ప్రమాదం తప్పదట!**




మన వంటకాల్లో నూనె వాడకం ఎక్కువే. బ్రేక్ ఫాస్ట్ మొదలుకుని లంచ్, స్నాక్స్, డిన్నర్‌లో చేసుకునే పదార్థాలకు వంటనూనెను తప్పనిసరిగా వినియోగిస్తున్నాం. అంతేకాదు, శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నూనె ప్రధాన పాత్ర పోషిస్తుంది. కానీ, అతిగా నూనె వినియోగిస్తే ఆరోగ్యానికి ఎంత మాత్రమూ మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో రోజుకు ఎంత నూనె వాడాలి? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!

**ఎంత నూనె వాడాలి :** మారిన జీవనశైలి కారణంగా ఇంట్లో నూనె వాడకం విపరీతంగా పెరిగిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో ఒక్కో మనిషి ఏడాదికి సగటున 23.5 లీటర్ల వంటనూనె వాడుతున్నారని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.సిఫార్సుల ప్రకారం మనిషికి రోజుకు 20 మిల్లీ లీటర్లు.. అంటే నాలుగు టేబుల్ స్పూన్లు మించకుండా చూసుకోవాలి. నలుగురు సభ్యులున్న కుటుంబం నెలకు గరిష్ఠంగా 4 లీటర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ మించకూడదు. కనిష్ఠంగా 2.5 లీటర్లకు తగ్గకూడదు.వంటల్లో నూనె వాడకపోవటం సాధ్యం కాదు. చేపలు, కొవ్వులో కరిగే ఎ,డి, ఈ, కె వంటి విటమిన్లను శరీరం గ్రహించుకోవటానికి నూనె అవసరం. శారీరక శ్రమకు కావాల్సిన శక్తిని నూనె అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో వంటల్లో నూనె ఎక్కువగా వాడితే రక్తనాళాలల్లో పూడికలు ఏర్పడే ప్రమాదముందని అంటున్నారు. ఒబెసిటీ, అధిక రక్తపోటు, గుండెజబ్బులకూ దారితీస్తుందట. అందుకే ఆచితూచి లెక్క కట్టి వాడాలి. రోజువారీ వంట నూనె తీసుకోవడం అనేది హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో ముడిపడి ఉంటుంది.

**పదే పదే మరిగిస్తే :** ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వాడకూడదంటున్నారు నిపుణులు. పొంగుతున్న, రంగు మారిన నూనెను అస్సలు ఉపయోగించవద్దని చెబుతున్నారు. రోడ్డుపక్క బండ్ల వద్ద, హోటల్స్‌లో వాడిన ఆయిల్‌నే మళ్లీ ఉపయోగించడం వల్ల నల్లగా, జిగురుగా తయారవుతుందని పేర్కొంటున్నారు. ఇలాంటి నూనెతో తయారుచేసిన పదార్థాలు తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయంటున్నారు.ఒకసారి బాగా వేడిచేసిన నూనెను తర్వాత మళ్లీ వాడుకోవచ్చు. ఆ నూనెను మామూలుగా కూరల్లో వినియోగించడం వల్ల పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ, రెండు నుంచి మూడు సార్లు డీప్ ఫ్రై చేసిన నూనె చిక్కగా తయారవుతుంది. అప్పుడు ఆ నూనె ఎందుకూ పనికిరాదు. ఇలా వాడిన నూనె వాడడం వల్ల క్యాన్సర్స్ లాంటివి వచ్చే అవకాశం ఉంది. - డా. అంజలీ దేవి, పోషకాహార నిపుణులు

**ఏ నూనె మేలు :** కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ : గింజలను ఒత్తిడికి గురిచేసి తీసే(కోల్డ్ ప్రెస్డ్) నూనెకు ఎలాంటి రసాయనాలనూ కలపరని నిపుణులు చెబుతున్నారు. వేడి కూడా చేయరట. సహజ రుచి అలాగే ఉండటంతో పాటు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లూ ఉంటాయంటున్నారు.

**రిఫైన్డ్ ఆయిల్ :** గింజలను వేడి చేసి, తయారు చేసేవి రిఫైన్డ్ నూనెలు. స్పష్టంగా, ఆకర్షణీయంగా కనిపించటానికి నిల్వ ఉండటానికి రసాయనం కలుపుతారని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు తగ్గిపోతాయని అంటున్నారు. ఈ క్రమంలో రిఫైన్ చేసేటప్పుడు ప్రమాదకర రసాయనాలు తొలగిపోతాయని వివరిస్తున్నారు. ఎలాగంటే, ఫంగస్‌తో కలుషితమైన వేరుశనగ గింజల్లో అఫ్లటాక్సిన్ అనే విష పదార్థం ఉండొచ్చని, ఇది తొలగిపోతుందని పేర్కొంటున్నారు.ఒకదాంట్లో మరో రకం నూనె కలిపి వాడటం మంచిదంటున్నారు నిపుణులు. వేరుశనగ నూనె, కొబ్బరినూనె, ఆవనూనె ఆరోగ్యానికి మేలట. ఇవి నెల నెలా మార్చి వాడుకోవడం లేదా ఒకదానికి ఒకటి కలిపి ఉపయోగించుకోవచ్చని సూచిస్తున్నారు. లేకుంటే, కొంత కోల్డ్ ప్రెస్డ్ నూనెకు నువ్వులు, వేరుశనగ, ఆవ నూనె వంటివి కలిపి వాడుకోవచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో రిఫైన్డ్ ఆయిల్ కంటే కోల్డ్ ప్రెస్ ఆయిల్ వినియోగించడం మంచిదని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. అంతే కాకుండా నూనె ఎంత వాడాం అనేదాని కంటే నాణ్యత కూడా ముఖ్యమట.కనోలా నూనె, ఆలివ్ నూనె, వేరుశనగ నూనె, సోయాబీన్ నూనె, సన్ ఫ్లవర్ ఆయిల్స్ సాధారణంగా సురక్షితమైనవి.నూనె నుంచి పొగ రావడం మొదలైనా లేదా మంటలు అంటుకున్నా, దానిని ఉపయోగించవద్దు. నూనె దాని స్మోక్ పాయింట్‌కు చేరుకున్న తర్వాత క్షీణించడం మొదలవుతుంది.నూనె దుర్వాసన వస్తే, దాన్ని వాడకుండా పారేయండి. నూనెను ఎక్కువ కాలం నిల్వ ఉంచితే, అది ఆక్సీకరణం చెందవచ్చు లేదా పాడైపోవచ్చు.నూనెను తరచుగా ఉపయోగించకపోతే, చిన్న డబ్బాలలో కొనండి. ఇలా చేయడం వల్ల, గడువు ముగియక ముందే మీరు దానిని ఉపయోగించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నూనెను చీకటిగా, చల్లగా ఉండే ప్రదేశంలో నిల్వ చేయండి.

## బీట్‌రూట్ జ్యూస్ కాలేయాన్ని డిటాక్స్ చేస్తుందా

**నిపుణులు ఏమంటున్నారో తెలుసా**

**బీట్‌రూట్‌తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు!**

**మితంగా తీసుకోవాలని సూచన!!**



బీట్‌రూట్.. బెస్ట్ డైట్ అని చెప్పగానే వాటన్నింటిలో ముందు వరసలో కనిపిస్తుంది. ఈ ఐరన్ రిచ్‌ఫుడ్ తక్కువ సమయంలోనే హిమోగ్లోబిన్ శాతాన్నిపెంచడమే కాదు, శరీరానికి కావాల్సిన పోషకాలెన్నో అందిస్తుంది. కెంపు రంగులో మెరిసిపోయే ఈ దుంపతో కలిగే లాభాల్ని దృష్టిలో పెట్టుకునే రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటారు చాలామంది. ఈ క్రమంలో రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే కాలేయం డిటాక్స్ అవుతుందా? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!బీట్‌రూట్ జ్యూస్ కాలేయం పనితీరును మెరుగుపరచడంలో, దానిని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే ప్రత్యేకమైన పోషకాలు కాలేయానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు, కాలేయంలోని మలినాల్ని బయటకు పంపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అంటున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్లు :** బీట్‌రూట్‌లో 'బీటాలైన్స్' పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కాలేయ కణాలను దెబ్బతీసి, వాటి పనితీరుకు ఆటంకం కలిగించే 'ఆక్సిడేటివ్ స్ట్రెస్'ను అడ్డుకోవడంలో ఈ యాంటీ ఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు. అలాగే, బీటాలైన్స్ శరీరంలోని విషతుల్యాలను విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచి, సహజమైన డీటాక్స్ ప్రక్రియకు తోడ్పడతాయని పేర్కొంటున్నారు. బీట్‌రూట్‌లు కాలేయం, మూత్రపిండాలను శుభ్రపరచడంలో చాలా శక్తివంతంగా పనిచేస్తాయని, ఇది రక్త ప్రసరణ వ్యవస్థను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**బెటైన్ :** బీట్‌రూట్‌లో ఉండే 'బెటైన్' అనే సహజ సమ్మేళనం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది శరీరంలో కొవ్వులు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలేయంలో అధికంగా కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ వంటి వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తుందని అంటున్నారు. అంతేకాకుండా, కాలేయ కణాలను దెబ్బతినకుండా రక్షిస్తుందని తెలియజేస్తున్నారు. బీట్‌రూట్ జ్యూస్‌తో హెపాటిక్ స్టీటోసిస్ గణనీయంగా తగ్గినట్లు పేర్కొంది. పెద్దలలో నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ చికిత్సకు బీట్‌రూట్ జ్యూస్ ఒక ప్రభావవంతమైన మార్గమని సూచిస్తుంది.

**యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు :** దీర్ఘకాలిక వాపు కాలేయ దెబ్బతినడానికి కారణమవుతుందంటున్నారు నిపుణులు. బీట్‌రూట్‌లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కాలేయంలోని వాపును తగ్గించి, దాని ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. ఇందులోని బీటాలైన్స్, నైట్రేట్లు వాపును తగ్గించడమే కాకుండా, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయని పేర్కొంటున్నారు. దీనివల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందడంతో పాటు కణాల మరమ్మత్తు ప్రక్రియ వేగవంతం అవుతుందని వివరిస్తున్నారు.

**కాలేయ ఎంజైమ్ పనితీరు :** క్రమం తప్పకుండా బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల కాలేయ ఎంజైమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రక్తంలో అధిక స్థాయిలో ఉండే ఎంజైమ్‌లు కాలేయ ఒత్తిడికి సంకేతాలంటున్నారు. క్రమం తప్పకుండా బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం వల్ల ఈ ఎంజైమ్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా కాలేయ పనితీరు మెరుగుపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.బీట్‌రూట్ జ్యూస్ కాలేయానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. అతిగా తీసుకోవడం వల్ల బీటూరియా (యూరిన్ గులాబీ లేదా ఎరుపు రంగులోకి మారడం) వంటి దుష్ప్రభావాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు. బీట్‌రూట్‌లో ఆక్సలేట్లు ఎక్కువగా ఉండటం వల్ల కొంతమందికి కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందంటున్నారు. ఒకవేళ ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉంటే, బీట్‌రూట్ రసం తాగే ముందు సంబంధిత డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే



కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.

**1 / 5**

ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.

**2 / 5**

ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.

**3 / 5**

అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.

**4 / 5**

సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.



## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

**ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్..**

**ఎప్పటి వరకంటే?**

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# హైదరాబాద్‌ను దక్షిణ భారత వృద్ధి కేంద్రంగా ప్రకటించిన ఇంకస్పేజ్..

**1,000 కోట్ల ఆదాయ లక్ష్యంతో ముందడుగు : సిఈఓ సంజయ్ చౌదరి**

**ఐకేవా కొనుగోలుతో దక్షిణ భారతదేశంలో విస్తరణ వేగవంతం..**

**హైదరాబాద్, బెంగళూరులో 18 కేంద్రాలతో బలోపేతం**

**రూ.150 కోట్ల నిధుల సమీకరణ.. FY29 ఐపీఓ లక్ష్యంగా 24--36 నెలల్లో భారీ పెట్టుబడులు**




**హైదరాబాద్ , జూలై 2 ( వార్త సంధ్య) :** భారతదేశంలోని ప్రముఖ ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ సొల్యూషన్స్ సంస్థ ఇంకస్పేజ్ హైదరాబాద్‌ను తన దక్షిణ భారతదేశ వ్యూహాత్మక కేంద్రంగా ప్రకటించింది. భారత్ వాల్యూ ఫండ్‌తో పాటు ఇతర ఆర్థిక సంస్థల నేతృత్వంలో జరిగిన తాజా ఫండింగ్ రౌండ్‌లో సంస్థ రూ.150 కోట్ల నిధులను సమీకరించింది. ఈ నిధులను కీలక వాణిజ్య మార్కెట్లలో విస్తరణ, సాంకేతిక పెట్టుబడులు, వ్యూహాత్మక కొనుగోళ్లు మరియు FY29లో ప్రణాళికాబద్ధమైన ఐపీఓ సన్నాహాల కోసం వినియోగించనున్నట్లు వెల్లడించింది.ఇటీవల ఐకేవా ను స్వాధీనం చేసుకున్న ఇంకస్పేజ్, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. ఈ కొనుగోలు ద్వారా సంస్థ దేశవ్యాప్తంగా 80కి పైగా కేంద్రాలతో అతిపెద్ద ఎంటర్‌ప్రైజ్-కేంద్రీకృత వర్క్‌స్పేస్ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలపరిచింది.ప్రస్తుతం హైదరాబాద్, బెంగళూరులో కలిపి 18 కేంద్రాలు, 5 లక్షల చదరపు అడుగులకు పైగా కార్యాలయ విస్తీర్ణంతో సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 5 లక్షల చదరపు అడుగుల పోర్ట్‌ఫోలియో ఉండగా, FY27 ముగిసే నాటికి మరో 5 లక్షల చదరపు అడుగులు జోడించి మొత్తం విస్తీర్ణాన్ని 10 లక్షల చదరపు అడుగులకు పెంచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.సహజ విస్తరణ, పెరుగుతున్న ఎంటర్‌ప్రైజ్ ఆక్యుపెన్సీ, వ్యూహాత్మక కొనుగోళ్ల ద్వారా FY28--29 నాటికి రూ.1,000 కోట్ల ఆదాయాన్ని సాధించాలని ఇంకస్పేజ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విలీనంతో ఆదాయ సినర్జీలు, ఆధునిక సాంకేతిక సామర్థ్యాలు, కార్యాచరణ సమర్థత, సేవల ప్రామాణీకరణ వంటి అంశాల్లో గణనీయమైన ప్రయోజనాలు లభిస్తాయని సంస్థ భావిస్తోంది. అలాగే రాబోయే 24 నుంచి 36 నెలల్లో ఐపీఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ చర్య కీలక మైలురాయిగా పేర్కొంది.ఈ సందర్భంగా ఇంకస్పేజ్ వ్యవస్థాపకుడు, సీఈఓ సంజయ్ చౌదరి మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం భారత వర్క్‌స్పేస్ పరిశ్రమలో అత్యంత కీలకమైన వృద్ధి అవకాశాలను అందిస్తున్న ప్రాంతమని తెలిపారు. ఐకేవా కొనుగోలు కేవలం విస్తరణ మాత్రమే కాకుండా, ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ప్లేస్ ప్లాట్‌ఫారమ్‌ను మరింత బలోపేతం చేసే వ్యూహాత్మక అడుగని చెప్పారు.హైదరాబాద్‌లో గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, టెక్నాలజీ కంపెనీలు, స్టార్టప్‌లు, ఆవిష్కరణ ఆధారిత సంస్థలు అధికంగా ఉండటంతో నగరం దక్షిణ భారత విస్తరణకు వ్యూహాత్మక కేంద్రంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో దక్షిణ భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఇంకస్పేజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ (ఇండియా) సంజయ్ చత్రత్ మాట్లాడుతూ, దక్షిణ భారతదేశం దేశంలో అత్యధిక +జజ పెట్టుబడులను ఆకర్షిస్తోందని, బహుళజాతి సంస్థలకు ప్రధాన గమ్యస్థానంగా ఎదుగుతోందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సౌకర్యవంతమైన, విస్తరించదగిన, ఎంటర్‌ప్రైజ్ స్థాయి కార్యాలయ పరిష్కారాలను అందించడం ద్వారా సంస్థలకు దీర్ఘకాలిక భాగస్వామిగా నిలవడమే తమ లక్ష్యమని వెల్లడించారు.గత దశాబ్దంలో హైదరాబాద్ టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, తయారీ, ఆవిష్కరణ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తూ దేశంలోని ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఎదిగిందని సంస్థ పేర్కొంది. హైదరాబాద్‌ను దక్షిణ భారత ప్రధాన కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని, ఈ ప్రాంతమంతటా విస్తరణతో పాటు కార్యాలయ ఆవిష్కరణలు, వినియోగదారుల అనుభవం, ఎంటర్‌ప్రైజ్-కేంద్రీకృత పరిష్కారాలపై మరింత పెట్టుబడులు పెట్టనున్నట్లు ఇంకస్పేజ్ వెల్లడించింది

# యుద్ధంపై ఇరాన్ కీలక ప్రకటన

## అది సాధ్యం కాకుంటే అమెరికా అంతు తేలుస్తామని హెచ్చరిక



అమెరికాతో సాగుతున్న దౌత్య ప్రయత్నాలు ఒకవేళ విఫలమైతే తాము యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ మంగళవారం నాడు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అయితే తమ ప్రాధాన్యత ఎప్పుడూ చర్చలకే ముందుగా ఉంటుందని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది. వాషింగ్టన్ –టెహ్రాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం అమలును ముందుకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లో వేర్వేరుగా భేటీ కావడానికి సిద్ధమవుతున్న తరుణంలో ఇరాన్ నుండి ఈ కీలక ప్రకటన వెలువడింది. ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, ఆ దేశ ప్రధాన సంధానకర్త అయిన మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ ఈ విషయాలను వెల్లడించారు. అమెరికాతో తాము చర్చలను కొనసాగిస్తామని స్పష్టం చేస్తూనే.. ఒకవేళ అవతలి పక్షం తమ కట్టుబాట్లను గౌరవించకపోతే సైనిక ఘర్షణకు వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. మేము చర్చలనే కోరుకుంటున్నాము, కానీ ఒకవేళ ఆ చర్చలు ఫలించకపోతే.. మేము యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. దానికి తగినట్లుగానే స్పందిస్తామని ఘాలిబాఫ్ నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా అణు కార్యక్రమంపై దేశ వైఖరిని ఆయన స్పష్టం చేశారు. దేశ అణు హక్కులు, తాము గీసుకున్న రెడ్ లైన్స్ (లక్ష్మణ రేఖలు) విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యకలాపాలన్నీ అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలోనే.. అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం (చీూ) పరిధిలోనే జరుగుతున్నాయని వివరించారు. అణ్వస్త్ర సుసంపన్నతను ఇరాన్ తన హక్కుగా భావిస్తోందని, అమెరికా దురాగతాలకు వ్యతిరేకంగా, దేశ రక్షణకు ఇవి ఒక గ్యారెంటీ లాంటివని ఆయన అభివర్ణించారు. 2015 నాటి సంయుక్త సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఒప్పందంలో ఎదురైన చేదు అనుభవాలను గుర్తుచేస్తూ.. అంతర్జాతీయ హామీల విశ్వసనీయతపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.అమెరికాతో దోహాలో ఎలాంటి చర్చల్లేవ్.. బాంబు పేల్చిన ఇరాన్.. ట్రంప్‌ను ఏకి పారేస్తున్న అమెరికన్లు.. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్న ఘాలిబాఫ్.. లెబనాన్ సమస్య, చమురు ఎగుమతులు, హోర్ముజ్ జలసంధి గుండా నౌకాయానం వంటి ఐదు కీలక నిబంధనలపై పూర్తిగా స్పష్టత వచ్చి, అవి ఖరారు అయ్యేంత వరకు ఇరాన్ ఒప్పందం అమలు తదుపరి దశకు వెళ్లదని స్పష్టం చేశారు. ఒప్పందంలోని మొదటి ఆర్టికల్ ప్రకారం లెబనాన్‌లో యుద్ధం ముగియాలని, ఎలాంటి సైనిక చర్యలు చేపట్టకూడదని, ప్రజలు తమ సొంత ప్రాంతాలకు తిరిగి రావాలని, లెబనాన్ సార్వభౌమాధికారం కాపాడబడాలని అమెరికా హామీ ఇస్తోందని, దీనిని సాధించడమే తమ లక్ష్యమని చెప్పారు. హోర్ముజ్ జలసంధి గుండా సురక్షిత ప్రయాణానికి తాము కట్టుబడి ఉన్నామని, అమెరికా కూడా అలాగే చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోపై ఘాలిబాఫ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్‌తో లెబనాన్ సంబంధాలను సాధారణీకరించడానికి రూబియో ప్రయత్నిస్తున్నారని, అటువంటి చర్యలు ప్రస్తుత అవగాహన ఒప్పందానికి పూర్తిగా విరుద్ధమని అన్నారు. రూబియో వాషింగ్టన్ మెమోరాండం ద్వారా అబ్రహం ప్రణాళికను ముందుకు తీసుకెళ్లాలని చూస్తుంటే.. తాము మాత్రం లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి ప్రయత్నిస్తున్నామని ఆరోపించారు. అలాగే ఇరాన్ చమురు ఎగుమతుల గురించి మాట్లాడుతూ.. ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత తాము 40 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురును రవాణా చేశామని.. అయితే గత 50 నుండి 60 రోజులుగా ఒక్క బ్యారెల్ చమురు కూడా ఎగుమతి చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా ఖతార్ తన పాత్రను పునరుద్ఘాటించింది. అమెరికా-ఇరాన్ చర్చలలోని తాజా పరిణామాలను ఖతార్ విదేశాంగ మంత్రి మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్ థానీ.. అమెరికా రాయబారులైన స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్‌లతో చర్చించినట్లు ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం సఫలం కావడానికి అవసరమైన అన్ని రకాల చర్చలకు మద్దతు ఇవ్వడానికి ఖతార్ కట్టుబడి ఉందని స్పష్టం చేసినప్పటికీ.. ఈ చర్చలకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ప్రస్తుతానికి వెల్లడించలేదు.

## ఉద్యోగులకు షాక్.. 5,500 మందిని తొలగించనున్న మైక్రోసాఫ్ట్..!




లే ఆఫ్స్ భయంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు వణికిపోతున్నారు. ఏ క్షణం ఉద్యోగం ఊడిపోతుందోనని ఆందోళనగా ఉన్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలు కూడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గతే ఏడాది నుంచి పెద్ద పెద్ద కంపెనీల్లో లే ఆఫ్స్ కొనసాగుతోన్నాయి. తాజాగా దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ వచ్చే వారం మరో విడత ఉద్యోగులను తొలగించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే చాలా వరకు ఏఐని వాడడం వల్ల ఉద్యోగాలు పోతున్నాయని అంటున్నారు. అయితే పెద్ద కంపెనీలు భారీ ఎత్తున ఏఐ కోసం ఖర్చు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఖర్చు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు మైక్రోసాఫ్ట్ కూడా ఏఐ కోసం భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైందని తెలుస్తోంది. పెట్టుబడులు పెడుతూనే ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు నివేదికలు బయటకు వస్తున్నాయి. ప్రస్తుతం వస్తున్న వార్తల ప్రకారం మైక్రోసాఫ్ట్ తన వర్క్ ఫోర్స్ సుమారు 2.5 శాతం మందిని తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం ప్రారంభంలో ఉద్యోగుల తొలగింపు ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ లో దాదాపు 2,20,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల దాదాపు 5,500 మంది ఉద్యోగులు.. తమ ఉద్యోగాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే మైక్రోసాఫ్ట్ ఉద్యోగులను తొలగించడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా ఉద్యోగుల్ని తొలగించింది. గత ఏడాది మే, జూలై నెలల మధ్య దాదాపు 15,000 ఉద్యోగుల్ని తొలగించింది. ఇది అప్పుడున్న వర్క్ ఫోర్స్ లో 4 శాతానికి సమానం. కాగా ఈ ఏడాది మొదట్లో దాదాపు 8,750 మంది అర్హులైన ఉద్యోగులను స్వచ్ఛంద నిష్క్రమించే అవకాశం కల్పించింది. ఉద్యోగాల తొలగింపుపై మైక్రోసాఫ్ట్ ను సంప్రదించగా.. స్పందించడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ విడతలో సేల్స్, కన్సల్టింగ్, ఎక్స్‌బాక్స్ గేమింగ్ విభాగంతో సహా పలు విభాగాలలోని ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. లే ఆఫ్ ఫై ప్రకారం 2026లో ఇప్పటివరకు టెక్ కంపెనీలు మొత్తం 1,22,524 మంది ఉద్యోగులను తొలగించాయి. మూడు రోజుల క్రితం ఓ ఉద్యోగి తన ఉద్యోగం కోల్పోవడంపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తమ ఇంజనీరింగ్ టీమ్ లో రాత్రికి రాత్రే 150 మంది ఉద్యోగులను తొలగించినట్లు పేర్కొన్నారు. 1.8 సంవత్సరాలు పని చేసి తర్వాత తనకు రాత్రికి రాత్రే ఉద్యోగం కోల్పోయానని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన ఓ కంపెనీ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రాత్రికి రాత్రే టీమ్ మొత్తాన్ని తొలగించిందని పేర్కొన్నారు. తొలగించిన ఉద్యోగులకు ఎలాంటి ప్యాకేజీ ప్రకటించలేదని పోస్ట్ లో తెలిపారు. తమ ఇంజనీరింగ్ బృందంలో దాదాపు 150 మంది పని చేస్తారని చెప్పారు. వీరందరికి రాత్రి 9 గంటలకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ కాల్ ఇన్విటేషన్ పంపారని చెప్పారు. మీటింగ్ జాయిన్ అయిన తర్వాత పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీమ్ తొలగిస్తున్నట్లు ప్రకటించారని వివరించారు.

## ఒక్క రోజే 18 శాతం పెరిగిన స్టాక్ కారణం అదేనా..!




బుధవారం ఓ స్టాక్ భారీగా పెరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నూతన సాంకేతిక రంగంలోకి తమ అనుబంధ సంస్థల ద్వారా ప్రవేశించడానికి చర్యలు తీసుకున్నట్లు కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో బుధవారం బీఎస్ఈలో రిలయన్స్ పవర్ షేరు ధర 18 శాతానికి పైగా పెరిగి ఇంట్రాడేలో గరిష్టంగా రూ.24.84కు చేరుకుంది. ఈ ర్యాలీతో, వరుసగా నాలుగు సెషన్లలో నష్టాలతో ఉన్న షేరుకు తెరపడింది. తొలుత 5 శాతం, తర్వాత 10 శాతం అప్పర్ సర్క్యూట్లు కొట్టి ఇంట్రాడేలో అంతకుమించి కూడా దూసుకెళ్లింది. తమ వ్యాపార సాంకేతికత ఆధారిత కార్యకలాపాలను మొదలు పెడతామని కంపెనీ ఎక్స్చేంజ్ ఫైల్ లో తెలిపింది. దీంతో కంపెనీ షేర్లు భారీగా పెరిగాయి. రిలయన్స్ పవర్ తన అనుబంధ సంస్థల ద్వారా ఏఐ అధారిత డేటా సెంటర్లకు అవసరమైన స్వచ్ఛ ఇంధనాన్ని సరఫరా చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని కంపెనీ ప్రకటించింది. ఇప్పటికే సబ్సిడరీల్లో 4 కంపెనీల షేర్లను కూడా మార్చింది. రిలయన్స్ ఏఐ గ్రీన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఏఐ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఏఐ డేటా కంట్రోల్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఏఐ డేటా సి ప్రైవేట్ లిమిటెడ్ గా పేరు మార్చింది. రిలయన్స్ పవర్ మార్చి 31తో ముగిసిన త్రైమాసికానికి రూ.494 కోట్ల ఏకీకృత నికర నష్టాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.125.57 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. కంపెనీ మొత్తం ఆదాయం ఈ త్రైమాసికంలో రూ.1,946.33 కోట్లకు తగ్గింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,065.64 కోట్లుగా ఉంది. రిలయన్స్ గ్రూప్ లో ముఖ్యమైన రిలయన్స్ పవర్ విదేశాలలో విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తోంది. రిలయన్స్ పవర్ దాదాపు 6,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ స్టాక్ దీూజులో జూలై 2025లో రూ.71 వద్ద తన 52 వారాల గరిష్ట స్థాయిని తాకింది. మార్చి 2026లో రూ.20.23 వద్ద కనిష్ట స్థాయిని నమోదు చేసింది. అయితే ఈ స్టాక్ లో స్థిరత లేదు ఒకసారి పెరిగితే మరోసారి తగ్గుతుంది. అయితే స్టాక్ లో పెట్టుబడి పెట్టే ముందు ఆ స్టాక్ ఫండమెంటల్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. రిలయన్స్ పవర్ స్టాక్ పై ఇప్పుడే ఒక అంచనాకు రావొద్దు. పైగా కంపెనీ అప్పులు ఎక్కువగా ఉన్నాయని నిపుణలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ ఫలితాలను బట్టి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

# దుబాయ్ వెళ్లే భారతీయులకు అలర్ట్


**యూఏఈ వీసా నిబంధనల్లో కీలక మార్పులు..కొత్త ఎంట్రీ రూల్స్ ఇవే**



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన వీసా-ఆన్-అరైవల్ నిబంధనలలో పలు ముఖ్యమైన మార్పులు చేసింది. ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ పోర్ట్ సెక్యూరిటీ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం.. ఇకపై కేవలం యూకే నివాస వీసా మాత్రమే ఉన్న భారతీయ పౌరులకు యూఏఈలో లభించే 14 రోజుల షరతులతో కూడిన వీసా-ఆన్-అరైవల్ సౌకర్యం వర్తించదు. ఈ కొత్త నిబంధన ఇంకా అధికారికంగా అమలులోకి రానప్పటికీ, గతంలో యూకే నివాస హోదా ఆధారంగా దుబాయ్, అబుదాబి వంటి నగరాలకు సులభంగా ప్రయాణించిన భారతీయ పర్యాటకులు, నిపుణులు, వ్యాపారవేత్తలపై ఇది ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. యూకే నివాస వీసా ఉన్నవారికి ఈ సదుపాయాన్ని రద్దు చేసినప్పటికీ, కొన్ని ఇతర అంతర్జాతీయ ప్రయాణ పత్రాలు కలిగిన భారతీయులకు వీసా-ఆన్-అరైవల్ సౌకర్యం యథాతథంగా కొనసాగుతుంది. చెల్లుబాటు అయ్యే యూఎస్ సందర్శన వీసా, యూఎస్ గ్రీన్ కార్డ్, ఈయూ సందర్శన వీసా లేదా ఈయూ నివాస వీసా కలిగిన భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పటికీ 14 రోజుల వీసా-ఆన్-అరైవల్‌కు అర్హులుగా ఉంటారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఈ వీసాను అవసరమైతే అదనంగా మరో 14 రోజులు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. ఈ మార్పులతో పాటు ప్రయాణికులకు ఒక సానుకూల వార్త కూడా అందుబాటులోకి రానుంది. అర్హులైన భారతీయ పౌరుల కోసం యూఏఈ ప్రభుత్వం సరికొత్తగా 60 రోజుల షరతులతో కూడిన వీసా-ఆన్-అరైవల్ ఎంపికను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దీని అర్హత నిబంధనలు కూడా ప్రస్తుత 14 రోజుల వీసా నిబంధనల మాదిరిగానే ఉండే అవకాశం ఉంది. అయితే దీని అమలు తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ తాజా మార్పుల నేపథ్యంలో.. ప్రత్యేకంగా యూఎస్ లేదా ఈయూ వీసాలు లేకుండా కేవలం యూకే వీసాపై ఆధారపడే భారతీయులు.. ఇకపై ప్రయాణానికి ముందే ఆమోదిత విమానయాన సంస్థలు లేదా అధీకృత మార్గాల ద్వారా యూఏఈ పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.యూఏఈలో భారత పాస్‌పోర్ట్, వీసా సేవల్లో కీలక మార్పులు: జూలై 1 నుంచి కొత్త నిబంధనలు ఇవే! అంతర్జాతీయ ప్రయాణాలు, భద్రతా తనిఖీలు, ప్రవేశ విధానాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి యూఏఈ తన వీసా విధానాలను క్రమం తప్పకుండా నవీకరిస్తుంది. ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ 'ఫ్రాగోమెన్' నివేదిక ప్రకారం.. భారతీయులతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, సింగపూర్ వంటి పలు దేశాల పౌరుల బస కాలవ్యవధిపై కూడా యూఏఈ స్పష్టతలను ఇచ్చింది. ప్రయాణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటానికి, విమాన టిక్కెట్లు బుక్ చేసుకునే ముందే ప్రయాణికులు తమ వీసా అర్హతలను సరిచూసుకోవాలని వలస నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ అర్హతపై ఎలాంటి స్పష్టత లేకపోతే, విమానాశ్రయంలో ఇబ్బందులు పడకుండా ముందుగానే సాధారణ యూఏఈ వీసా కోసం దరఖాస్తు చేసుకోవడం సురక్షితం.

# బెంగళూరులో ఇళ్లకు భారీ డిమాండ్





దేశంలోనే నంబర్ వన్..! దేశంలో ఇళ్ల కొనుగోళ్లు తగ్గినప్పటికీ బెంగళూరులో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. బెంగళూరులో ఇళ్లకు డిమాండ్ ఉందని అనారాక్ రీసెర్చ్ తెలిపింది. దేశంలో అత్యధిక అమ్మకాలు ముంబైలో ఉండగా.. ఢిల్లీ ఎన్సీఆర్ లో కూడా ఇళ్లకు డిమాండ్ ఉంది. దేశంలోని నగరాల్లో గృహ అమ్మకాలు గత ఏడాది 96,285 ఇళ్లు అమ్ముడయ్యాడు. అయితే 2026 రెండవ త్రైమాసికంలో 6 శాతం తగ్గింది. 90,715 యూనిట్లకు పడిపోయాయి. అయితే కొత్త గృహ నిర్మాణ ప్రాజెక్టులు వార్షికంగా 7 శాతం పెరిగి సుమారు 1.06 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. స్వల్పకాలిక ప్రతికూలతలు ఉన్నప్పటికీ, దీర్ఘకాలిక డిమాండ్‌పై డెవలపర్లు విశ్వాసంతో ఉన్నారు. వార్షికంగా అమ్మకాల వృద్ధిని నమోదు చేసిన మూడు నగరాల్లో బెంగళూరు ఒకటి. ఈ త్రైమాసికంలో నివాస అమ్మకాలు 1 శాతం పెరిగి సుమారు 15,285 ఇళ్లకు చేరుకున్నాయి. ఈ నగరంలో కొత్త ఇళ్లు, అపార్ట్ మెంట్ల నిర్మాణం ఎక్కువగా కనిపించింది. కొత్తగా ప్రారంభించిన గృహాలు గత ఏడాదితో పోలిస్తే 41 శాతం పెరిగి సుమారు 21,670 ఇళ్లకు చేరుకున్నాయి. దాదాపు 96 శాతం రూ.80 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న ప్రీమియం, లగ్జరీ ఇళ్లే ఉన్నాయి. దీన్ని బట్టి ఇక్కడ డబ్బు ఉన్నవారు ఉన్నారని తెలుస్తోంది. అయితే ఇక్కడ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్, ఐటీ కంపెనీల్లో పని చేస్తున్నవారు ఎక్కువ మంది ఉండడంతో ఇళ్లకు డిమాండ్ పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ నగరంలో గృహాల ధరల్లో 8 శాతం వార్షిక పెరుగుదల నమోదైనట్లు వివరించింది. టాప్ ఏడు నగరాలలో అందుబాటులో ఉన్న ఇళ్లు (అమ్మడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లు అత్యధిక ఉన్నాయి. అమ్ముడుపోని ఇళ్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 34% పెరిగింది. ఉపాధి కేంద్రాలు, మౌలిక సదుపాయాల ఆధారిత కారిడార్లు పరిసర ప్రాంతాల్లో ప్రీమియం గృహాలు డిమాండ్ కనిపిస్తున్నట్లు పేర్కొంది. అటు ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ 8 శాతం వార్షిక క్షీణతను నమోదు చేసినప్పటికీ.. 2026 రెండవ త్రైమాసికంలో సుమారు 28,710 ఇళ్లు అమ్ముడయ్యాయి. ముంబై, బెంగళూరులో కలిసి దాదాపు 44,000 ఇళ్ల అమ్మకాలు జరిగాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభంలో కూడా ఈ రెండు నగరాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ త్రైమాసికంలో ముంబైలో దాదాపు 34,555 కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 23 శాతం ఎక్కువ. బెంగళూరు 21,670 కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యాయి. బెంగళూరులో ఐటీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధితో అక్కడ ఇళ్లు కొనుగోలు చేసేవారి సంఖ్య పెరుగుతోంది. అంతేకాకుండా అక్కడ అద్దెకు ఉండడం కంటే.. సొంత ఇల్లు కొనుగోలు చేయడమనే ఆలోచనలో చాలా మంది ఉన్నారు. అందుకే అక్కడ ఇళ్లకు డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు.

